ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
అన్నమయ్య
జిల్లా వార్తలు
5
సోమవారం 9 డిసెంబరు 2024

చుట్టూ నీరు..

రాజంపేటకు కన్నీరు...



చుక్కనీరు లేని మన్నూరు చెరువు

- సగటు వర్షపాతం లేక తీవ్ర కరవు ఛాయలు
- పోలిచెరువు తప్ప మిగిలిన చెరువులు వెలవెల
- ఏడు చెరువుల ఆయకట్టు భూమి అంతా బీళ్లే

రాజంపేట, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): రాజంపేట నియోజకవర్గంలో వర్షాలు సక్రమంగా కురవకపోవంతో తీవ్ర కరవు పరిస్థితులు ఏర్పడనున్నాయి. 2021లో కుండపోత వర్షంతో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయినప్పుడు పడ్డ వర్షం తప్ప ఆ తర్వాత ఈ మూడేళ్లలో చెప్పుకోదగ్గ వర్షం కురవలేదు. రెండేళ్లుగా సగటు వర్షపాతం కూడా నమోదు కాలేదు. గత వారం వచ్చిన ఫెంగల్ తుఫాన్ ప్రభావం రాజంపేటపై మచ్చుకైనా చూపలేదు. చిరుజల్లులకే పరిమితమైంది. తుఫాన్ ముగిసిన తర్వాత ఓ మోస్తరు వర్షం కురవడంతో గుంతల్లో నీరు చేరాయి. పుల్లంగేరు వల్ల పోలిచెరువుకు నీరు చేరిందే తప్ప రాజంపేట ప్రాంతంలో మిగిలిన ఏ చెరువుకు కూడా చుక్కనీరు చేరలేదు. దీంతో ఈ ప్రాంతంలో ఈ ఏడాది తీవ్ర కరవు పరిస్థితులు ఏర్పడనున్నాయి. ఇదే రాజంపేట డివిజన్‌లోని కోడూరు, ఓబులవారిపల్లె, చిట్వేలి, పెనగలూరు మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. శేషాచలం అడవుల్లో కురిసిన భారీ వర్షం కారణంగా గుంజనేరు, పాములేరు, పుల్లంగేరుకు వరదనీరు రావడంతో అక్కడ రైతులకు ఇబ్బంది లేకుండాపోయింది. పెన్నానది ఏడాది పొడవునా వరదనీటితో ప్రవహిస్తూ పుష్కలంగా నీరు ఉండడంతో సిద్దవటం మండలంలోని పెన్నానది పరీవాహక ప్రాంతాలకు పుష్కలంగా సాగునీరు అందుతోంది. మిగిలిన ఎగువ ప్రాంతాలకు వర్షాధారం తప్ప పంటలు పండే పరిస్థితి లేదు. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షం చెయ్యేరుకు ఓ మోస్తరు వరదనీరు రావడంతో పింఛా డ్యాం నిండి దిగువ ప్రాంతాలకు నీరు చేరుతోంది.

అన్నమయ్య డ్యాం లేకపోవడం వల్ల ఈ డ్యాం ఆధారంగా నిండే ఏడు చెరువులకు చుక్కనీరు లేకుండాపోయింది. డ్యాం ఆధారంగా పండే 22,500 ఎకరాల ఆయకట్టు భూమికి చుక్కనీరు అందే పరిస్థితి లేదు. వర్షాలు పడితే తప్ప అన్నమయ్య ప్రాజెక్టు ఆయకట్టుకు నీరందే అవకాశం లేదు. రాజంపేటలో 720 మి.మీ వర్షపాతం సగటుగా నమోదు కావాలి. అటువంటిది ఇప్పటివరకు 350 మి.మీ వర్షపాతం కూడా నమోదు కాలేదు. మామూలుగా ప్రతి ఏడాది సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలల్లో రాజంపేట డివిజన్‌లో వర్షాలు కురుస్తాయి. ఎక్కువగా అక్టోబరు, నవంబరులోనే ఈ ప్రాంతంలో భారీ వర్షాలు పడడం, చెరువులు నిండడం పరిపాటి. అటువంటిది 2021 మునుపు సుమారు 10 సంవత్సరాలు, 2021 తర్వాత ఈ మూడు సంవత్సరాలు సగటు వర్షపాతం కూడా నమోదు కావడం లేదు. మామూలుగా కోడూరు తర్వాత ఉద్యాన పంటలకు, ఇతర వ్యవసాయ పంటలకు రాజంపేట నియోజకవర్గం పెట్టింది పేరు. రాజంపేట నియోజకవర్గంలో రాజంపేట, ఒంటిమిట్ట, నందలూరు, సిద్దవటం, సుండుపల్లె, వీరబల్లె మండలాలు ఉన్నాయి. ఈ నియోజకవర్గంలో 40 పైబడి చెరువులు ఉన్నాయి.

ప్రధానంగా రాజంపేట మండలంలో పోలిచెరువు, ఊటుకూరు చెరువు, మన్నూరు చెరువు, తాళ్లపాక చెరువు, హస్తవరం చెరువు, మందపల్లె చెరువు, క్రిష్ణమ్మ చెరువు, నందలూరులో లేబాక, నందలూరు, పాటూరు, ఒంటిమిట్టలో ప్రధానమైన ఒంటిమిట్ట ఇలా చెప్పుకుంటూపోతే అనేక చెరువులు ఉన్నాయి. వీటి ఆధారంగా వరి పంటలు విస్తారంగా సాగు చేస్తారు. వరి తర్వాత వేరుశనగ, పసుపు, నువ్వులు, సజ్జలు ఇతర పంటలు కూడా సాగవుతాయి. ఈ చెరువుల కింద సుమారు 15 వేల ఎకరాల ఆయకట్టు భూమి సాగవుతోంది. ప్రస్తుతం ఇక్కడ భారీ వర్షాలు కురకపోవడంతో చెరువుల్లో నీరు చేరలేదు.అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయిన తర్వాత దిగువ ప్రాంతాల్లోని నందలూరు, రాజంపేట, పెనగలూరు మండలాల పరిధిలోని చెయ్యేరు నది ఆధారంగా 20 ఊట కాలువలకు నీరు చేరుతోంది. దీనివల్ల 10 వేల ఎకరాల ఆయకట్టు సాగయ్యే అవకాశం ఉంది. ప్రాజెక్టు కట్టక ముందు ఏడాది పొడవునా ప్రాజెక్టు దిగువ ప్రాంత ప్రజలకు చెయ్యేరు నుంచి వస్తూ మూడు పంటలు పండేవి. 20 ఏళ్ల కిందట దిగువ ప్రాంతాలకు కాలువలు లేకుండా చేయడంతో ఈ 20 ఏళ్లు వీరు కరవుతో ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు ప్రాజెక్టు తెగిపోవడం వల్ల గతంలోలాగా తిరిగి చెయ్యేరు నది పరీవాహక ప్రాంత వాసులకు పంటలు పండే అవకాశం దక్కింది. మిగిలిన చెరువులకు, కుంటలకు నీరు లేకపోవడంతో ఆయకట్టు భూమి అంతా బీళ్లు పెట్టుకునే పరిస్థితి ఏర్పడింది. వర్షాలు కురవకపోవడం వల్ల అనేకబోర్లు ఇప్పటికే ఎత్తిపోయాయి. రాజంపేట, పుల్లంపేట ప్రాంతాల్లోని బావికాడపల్లె, మిట్టమదపల్లె, కొల్లావారిపల్లె, మేకావారిపల్లె, కూచివారిపల్లె, బ్రాహ్మణపల్లె, చుండువారిపల్లె, వత్తలూరు ప్రాంతాల్లో ఇప్పటికే వందల బోర్లు ఎండిపోయాయి. ఈ నెలాఖరులోపు ఏదైనా తుఫాన్ వచ్చి వర్షం కురిస్తే తప్ప రాజంపేట వాసులకు కరవు ఛాయలు తప్పేటట్లు లేవు.



బీడుగా చెరువు ఆయకట్టు భూములు


అన్నమయ్య ప్రాజెక్టు ఉండి ఉంటే...



అన్నమయ్య ప్రాజెక్టు ఉండి ఉంటే ఇంతటి దుర్భర పరిస్థితులు ఉండేవి కావు. ఎగువ ప్రాంతంలో వర్షాలు పడ్డా వరదనీటి ద్వారా ప్రాజెక్టుకు నీరందేది. దీని ద్వారా భూగర్భజలం పెరిగేది. వర్షాలు పడకపోయినా రాజంపేట, పుల్లంపేట మండలాలకు ప్రాజెక్టు వల్ల కరవు పరిస్థితులు ఉండేవి కావు. ప్రభుత్వం స్పందించి అన్నమయ్య డ్యాంను ఏర్పాటు చేసి కరవు పరిస్థితుల నుంచి రాజంపేటను కాపాడాలి.

-వెంకటయ్యనాయుడు, రైతు, కూచివారిపల్లె

ఈ ఏడాది కూడా కరువే...



రాజంపేట ప్రాంతంలో ఈ ఏడాది కూడా తీవ్ర కరవు పరిస్థితులు తప్పేటట్లు లేవు. ఏదైనా తుఫాన్ ప్రభావం వచ్చినప్పుడు మామూలుగా కోడూరులో ఎక్కువ ప్రభావం. చూపి ఆ తర్వాత రాజంపేటపై ఉండేది. ఈ ఏడాది ఆఖరులో ఏ తుఫాన్ ప్రభావం కూడా రాజంపేట డివిజన్‌పై చూపలేదు. దీనివల్ల ఈ ఏడాది కూడా తీవ్ర కరవు పరిస్థితులు ఏర్పడనున్నాయి.

- పొందూరు కొండయ్యనాయుడు, రైతు, మిట్టమీదపల్లె

2 వేల అడుగులు బోరు వేసినా...



రాజంపేట ఎగువ ప్రాంతాలైన మిట్టమీదపల్లె, మేకవారిపల్లె, కొమ్మివారిపల్లె, వరదయ్యగారిపల్లె, వత్తలూరు, బావికాడపల్లె, శవనవారిపల్లె చుట్టుపక్కల సుమారు 20 గ్రామాల్లో 2 వేల అడుగులు బోర్లు వేసినా చుక్కనీరు రావడం లేదు. మూడేళ్ల కిందట అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోవడంతో దాని ఆధారంగా సాగయ్యే మా ప్రాంత ఆయకట్టు భూమి బీడుగా మారిపోయింది.

-గుదారు సుబ్రమణ్యంనాయుడు, రైతు, మిట్టమీదపల్లె.

విషాదంగా మారిన విహారయాత్ర

- ఈత కొడుతూ టీడీపీ నాయకుడు మృతి
- అడవిపల్లె రిజర్వాయర్‌లో ఘటన



షఫివుల్లా (ఫైల్)

పీలేరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కాసేపు సరదాగా గడుపుదామని బయలుదేరిన ఓ కుటుంబాన్ని మృత్యువు వెంటాడింది. ఈత కోసం నీటిలో దిగిన కుటుంబపెద్దను మృత్యువు కబళించడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ఈ సంఘటన ఆదివారం కేవీపల్లె మండలం అడవిపల్లె ప్రాజెక్టు వద్ద జరిగింది. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం రెడ్డివారిపల్లె పంచాయతీ తురకపేటకు చెందిన టీడీపీ నాయకుడు, వాటర్‌షెడ్ ఛైర్మన్ అయిన జీఎం షఫివుల్లా (44) ఆదివారం తన కుటుంబసభ్యులతో సరదాగా గడిపేందుకు విహారయాత్రగా కేవీపల్లె మండలం అడవిపల్లె రిజర్వాయర్ వద్దకు వెళ్లారు. రిజర్వాయర్‌లో ఈత ఆడుతున్న సమయంలో షఫీవుల్లాకు ఊపిరాడక మునిగిపోయాడు. ఈ విషయాన్ని గమనించిన కుటుంబసభ్యులు కేకలు వేయడంతో స్థానికులు అతడిని ఒడ్డుకు చేరి నీళ్లు కక్కించే ప్రయత్నం చేశారు. అయితే ఆ ప్రయత్నం విఫలం కావడంతో వారు వెంటనే పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ అతడిని పరీక్షించిన వైద్యులు అతను అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ సమాచారం అందుకున్న కేవీపల్లె ఎస్‌ఐ చిన్నరెడ్డెప్ప కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతి చెందిన షఫీవుల్లాకు భార్య అమీనాబీ, కొడుకు చాను, ఓ కూతురు ఉన్నారు. అతను మునిగిపోయిన సమయంలో భార్య, మరదలు, కూతురు, ఆమె కుమారులు అక్కడే ఉన్నారు. కళ్ల ముందే షఫీవుల్లా కన్ను మూయడంతో వారు శోకసంద్రంలో మునిగిపోయారు.

రేషన్ బియ్యం అక్రమ నిల్వలపై జేసీ దాడులు

- 209 క్వింటాళ్లు స్వాధీనం
- కలకడ గోడౌన్‌కు తరలింపు



రేషన్ బియ్యం నిల్వలను పరిశీలిస్తున్న జేసీ ఆదర్శ్ రాజేంద్రన్

సంబేపల్లె, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): రేషన్ బియ్యంపై అక్రమంగా నిల్వ చేసిన గోడౌన్‌లపై జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ దాడి చేసి వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం సంబేపల్లె మండలం ఎస్.సోమవరం గ్రామం దేవళంపేట సమీపంలోని కోళ్ల షెడ్డు, గోడౌన్లలో రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేసిన స్థావరంపై జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మెరుపుదాడి చేశారు. విశ్వసనీయ వర్గాలు అందించిన సమాచారం మేరకు జేసీ సంఘటనా స్థలానికి వెళ్లి బియ్యం స్థావరాలపై దాడి చేసి డీఎస్‌వో, తహసీల్దార్‌లకు అప్పగించారు. సర్వే నెంబర్-324లోని కోళ్ల షెడ్డులో 12 వేల కేజీలు, సర్వే నెంబర్-325 మామిడి తోపులోని గోడౌన్లలో 8900 కేజీల బియ్యం మొత్తం రెండు గోడౌన్లలో కలిపి 20,900 కిలోలు (209 క్వింటాళ్ల) బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. 325 సర్వే నెంబర్ మామిడి తోపులోని గోడౌన్ బసమ్మ అనే మహిళ బాలాజీ అనే వ్యక్తికి లీజుకిచ్చినట్లు తెలిపారు. ఈ బియ్యాన్ని గ్రామాల్లో రేషన్ డీలర్ల దగ్గర నుంచి జమ చేసి ఇక్కడ డంపు చేసినట్లు తెలిపారు. రెవెన్యూ సిబ్బంది పంచనామా నిర్వహించి బియ్యాన్ని కలకడలోని గోడౌన్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో డీఎస్‌వో రఘురాం, సంబేపల్లె తహసీల్దార్ వెంకటేశ్, కలకడ తహసీల్దార్ పవన్‌కుమార్, సీఎస్‌డీటీలు ఫజులుల్లా, రవి, వీఆర్‌వోలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- కలెక్టర్ చామకూరి శ్రీధర్

రాయచోటి (కలెక్టరేట్), డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఈనెల 9న సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి కార్యక్రమాన్ని జిల్లా కేంద్రం రాయచోటితో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

తప్పుడు సమాచారాన్ని ట్రోల్ చేస్తే కఠిన చర్యలు

- మీడియా సమావేశంలో ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

రాయచోటిటౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తే కఠిన చర్యలు తప్పవని, ఇక్కడ తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసి ఇతర దేశాలకు పారిపోవాలని చూస్తే వారి పాస్‌పోర్టులు సీజ్ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు హెచ్చరించారు. ఆదివారం ఆయన రాయచోటి పట్టణంలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ వెంకటాద్రి, రాయచోటి డీఎస్పీ కృష్ణమోహన్‌లతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈనెల 5వ తేదీ రాయచోటి పట్టణంలో రాత్రి 7 నుంచి 8 గంటల సమయంలో సుమారు 200 మందితో అయ్యప్పస్వాములు గ్రామోత్సవం చేసుకుంటూ ఠాణా సర్కిల్ వైపు రావడంతో మసీదు దగ్గర కొంతమంది స్లోగన్స్ ఇవ్వడంతో అభ్యంతరం తెలిపారన్నారు. అప్పటికే అక్కడ పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఆ ప్రాంతంలో పెద్దలు లేకపోవడం, యువకులు స్లోగన్‌లు చేయడం వలన ఈ సున్నిత అంశం ఏర్పడిందన్నారు. తప్పుడు సమాచారాన్ని ట్రోల్ చేసిన వారిని వదిలిపెట్టమని చెప్పారు. మంత్రి రాంప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన శాంతి కమిటీ సమావేశంలో ఇరువర్గాల పెద్దలతో మాట్లాడి ఒక అవగాహనకు వచ్చినట్లు తెలిపారు. కొందరు ఆకతాయిలు అయ్యప్పస్వాములు వెళుతున్న బస్సుపై చేతులతో కొట్టడం వలన అద్దం మాత్రం పగిలిందని వారిని గుర్తిస్తున్నామన్నారు. అంతేగానీ రాయచోటిలో హిందువులు-ముస్లింలు కొట్టుకోలేదని, మా దగ్గర ఉన్న దృశ్యాలను పరీక్షించగా ఎప్పుడో జరిగిన సంఘటనలు కూడా కొన్ని కలిపేసి సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్నారని అలాంటి వారిని వదిలిపెట్టమన్నారు. కడప నగరంలోని పెద్ద దర్గాకు హిందువులు వస్తుంటారని, తిరుమలకు ముస్లింలు వెళుతుంటారని, ప్రగాఢమైన నమ్మకాలతో ప్రజలు జీవిస్తున్నారని, అందరూ కలిసి మెలిసి వ్యాపారాలు కొనసాగిస్తున్నారని, కొందరు ఆకతాయిలు మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఇలాంటి తప్పుడు సమాచారం ఇచ్చే వారి గురించి మీకు తెలిస్తే పోలీసు శాఖకు తెలియజేయాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ పేర్కొన్నారు.

చౌకదుకాణాల్లో డీలర్ల నియామక ప్రక్రియ

- ఆసక్తి గల అభ్యర్థులు 15లోగా దరఖాస్తు చేసుకోవాలి
- సబ్ కలెక్టర్ నిదియాదేవి

రాజంపేట, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): రాజంపేట డివిజన్ పరిధిలోని 9 మండలాల్లో 104 చౌక దుకాణాలకు శాశ్వత డీలర్ల నియామక ప్రక్రియ చేపడుతున్నట్లు రాజంపేట సబ్‌కలెక్టర్ నిదియాదేవి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజంపేట డివిజన్ పరిధిలోని చిట్వేలి మండలంలో 1, నందలూరులో 11, ఓబులవారిపల్లెలో 15, పెనగలూరులో 6, పుల్లంపేటలో 7, రాజంపేటలో 21, రైల్వేకోడూరులో 16, సుండుపల్లెలో 13, వీరబల్లెలో 14 చౌక దుకాణాలకు సంబంధించి శాశ్వత డీలర్లకు నియామక ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. 18 నుంచి 40 ఏళ్ల లోపు వయస్సు, ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన అభ్యర్థులు సంబంధిత తహసీల్దారు కార్యాలయంలో దరఖాస్తు ఫారం తీసుకుని ఈనెల 15లోగా అందజేయాలన్నారు. మరిన్ని వివరాల కోసం తహసీల్దారు కార్యాలయాల్లో సంప్రదించాలని ఆమె తెలిపారు.

ఎంపీ అవినాశ్‌రెడ్డి పీఏ రాఘవరెడ్డికి నోటీసు

పులివెందుల, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పీఏ బండి రాఘవరెడ్డికి పులివెందుల పోలీసులు నోటీసు అందించారు. ఆదివారం సాయంత్రం రాఘవరెడ్డి ఇంటికెళ్లి నోటీసులు అందించారు. ఎస్సీ ఎస్టీ కేసు, సోషల్ మీడియాలో వచ్చిన పోస్టులపైన విచారణకు హాజరు కావాలని 41 నోటీసును అందించారు. గతంలో 41 నోటీసు రాఘవరెడ్డికి పోలీసులు అందించారు. కానీ అప్పటికే రాఘవరెడ్డి పోలీసులు అరెస్టు చేస్తారనే విషయం తెలుసుకొని పరారీలో ఉన్నాడు. శనివారం రాత్రి రాఘవరెడ్డి పులివెందులకు వచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు నోటీసు అందించారు.

రూ.114 కోట్లు ఆదాయం తెస్తున్నా...

అద్దె భవనాల్లోనే ఎక్సైజ్ స్టేషన్లు



పాత అద్దె భవనంలో నడుస్తున్న వాల్మీకిపురం ఎక్సైజ్ స్టేషన్



అద్దె భవనంలో నడుస్తున్న మదనపల్లె ఎక్సైజ్‌స్టేషన్

- ఎక్సైజ్ స్టేషన్లకు స్థలం కేటాయించని రెవెన్యూ శాఖ
- ఇరుకు గదుల్లో విధులు
- రక్షణ లేని సీజ్డ్ వాహనాలు

మదనపల్లెటౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వానికి గణనీయంగా ఆదాయం తెస్తున్న శాఖ ఏదైనా ఉంటే అది ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అని టక్కున చెప్పేస్తారు. అలాంటి శాఖలో గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆదాయం తెచ్చే వనరుగా చూశారే కానీ ఎస్ఈబీ, ఎక్సైజ్ అంటూ విభజించి పాలనాపరంగా సొంత స్థలాలు, భవనాలు మంజూరు చేయలేదు. దీంతో ఎక్సైజ్ శాఖాధికారులు పాతబడిన, ఇరుకు గదుల్లోనే బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది.

రూ.114 కోట్ల ఆదాయం తెస్తున్నా.. అద్దె గదుల్లోనే

జిల్లాలో ఎనిమిది ఎక్సైజ్ పోలీసుస్టేషన్లు ఉన్నాయి. వీటి అజమాయిషీకి, పర్యవేక్షణకు ఒక ఈఎస్ (ఎక్సైజ్ సూపరింటెండెంట్), ఏఈఎస్ (అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్), టీఎంపీపీ, డీటీఎఫ్ విభాగాలు నడుస్తున్నాయి. ఇలాంటి శాఖలో ఒక్క లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ పోలీసుస్టేషన్‌కు మాత్రమే సొంత భవనం ఉంది. మిగిలిన మదనపల్లె, ములకలచెరువు, పీలేరు, రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరులో అద్దె భవనాల్లోనే ఎక్సైజ్ స్టేషన్లు నడుస్తున్నాయి. దీంతో పాటు కొత్త జిల్లా కేంద్రం రాయచోటిలో ఉన్న ఈఎస్, ఏఈఎస్ కార్యాలయాలకు కూడా సొంత భవనాలు లేవు. జిల్లాలో 110 ప్రైవేటు మద్యం దుకాణాలకు 2,160 మంది రూ.2 లక్షల చొప్పున చెల్లించి లక్కీడిప్‌లో పాల్గొన్నారు. దీని ద్వారా ప్రభుత్వానికి రూ.43.20 కోట్లు ఆదాయం వచ్చింది. అలాగే 110 మద్యం దుకాణాలకు రెంటల్ లైసెన్సు ఫీజు ద్వారా రూ.71.50 కోట్లు ఆదాయం రానుంది. ఈ క్రమంలో మొత్తం రూ.114.70 కోట్లు జిల్లాలో ఎక్సైజ్ శాఖ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తోంది.

స్థలాలు కేటాయించని రెవెన్యూ శాఖ

జిల్లా విభజన కాక ముందు నుంచే తమ పోలీసు స్టేషన్‌లకు సొంతంగా భవనాలు నిర్మించుకునేందుకు స్థలాలు కేటాయించాలని 20 ఏళ్లుగా ఎక్సైజ్ శాఖాధికారులు రెవెన్యూ అధికారులకు లేఖలు రాస్తూనే ఉన్నారు. ఒక్కో ఎక్సైజ్‌స్టేషన్‌కు 20 సెంట్ల స్థలం కేటాయించాలని ప్రతిపాదనలు పంపుతూనే ఉన్నారు. అయినా ఎక్సైజ్‌శాఖ గోడు రెవెన్యూ అధికారులకు వినపడలేదు. తమ స్టేషన్‌లకు పట్టణాల్లో కాకుండా పట్టణ శివారులో ఉన్న స్థలాలు కేటాయించినా స్వీకరిస్తామని ఎక్సైజ్‌శాఖ అధికారులు విన్నవించుకుంటూనే ఉన్నారు. ప్రస్తుతం అన్నమయ్య జిల్లా ఏర్పడి రెండున్నరేళ్లు గడుస్తున్నా ఇంతవరకు ఏడు స్టేషన్‌లకు రెవిన్యూ అధికారులు స్థలాల కోసం సర్వే చేసిన దాఖలాలు కూడా లేవంటే గమనార్హం.

ఇరుకు గదుల్లో విధులు... రక్షణ లేని సీజ్డ్ వాహనాలు

జిల్లాలోని ఏడు ఎక్సైజ్‌స్టేషన్‌లు పాత భవనాల్లోనే నిర్వహిస్తున్నారు. అది కూడా ఇరుకు గదులు, పాత అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. దీంతో వర్షం వస్తే కొన్ని భవనాలు ఉరుస్తున్నాయి. పలు కేసుల్లో పట్టుబడిన ఎన్‌డీపీఎల్ మద్యం, నాటుసారా, బెల్లం తదితర స్వాధీనం చేసుకున్న వస్తువులను కోర్టులో ప్రవేశపెట్టడానికి నిల్వ చేయడం పరిపాటి. ఈ సరుకును ప్రత్యేకంగా ఓ గదిలో భద్రపరచాల్సి ఉంది. అంతేకాకుండా రికార్డులు, కంప్యూటర్లు భద్రపరిచేందుకు మరో రెండు గదులు, సీఐ, ఎస్‌ఐలు కూర్చునేందుకు వేర్వేరు గదులు ఉండాలి. కానీ జానెడంత భవనాల్లో ఇరుకు గదుల్లోనే ఎక్సైజ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. కాగా ఎక్సైజ్ స్టేషన్‌ల అద్దె భవనాలకు ఇస్తున్న అద్దె కూడా అత్తెసరుగానే ఉంది. గ్రేడ్-1 మున్సిపాలిటీల్లో చదరపు అడుగుకు రూ.8, మిగిలిన ప్రాంతాల్లో చదరపు అడుగుకు రూ.6 మాత్రమే అద్దె చెల్లిస్తున్నారు. ఇదిలా వుండగా ఎక్సైజ్ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు పార్కింగ్ చేసేందుకు స్థలం కూడా అంతంత మాత్రమే ఉంది. దీంతో ఎక్సైజ్ స్టేషన్ పక్కన ఉన్న ప్రైవేటు స్థలాల్లో అనామత్తు అద్దెలు ఇచ్చి వాహనాలు పార్కింగ్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇకపోతే ఈ వాహనాలు కాపలా కాసేందుకు రాత్రిపూట సెంట్రీ డ్యూటీలో ఉన్న కానిస్టేబుళ్ల పరిస్థితి మరింత దీనంగా ఉంది. చుట్టూ ప్రహరీ లేకపోవడంతో ఎవరొచ్చి వాహనాల స్పేర్‌పార్ట్స్ దొంగిలిస్తారో అని కళ్లు తెరచి ఉద్యోగం చేయాల్సి వస్తోంది. ఇకనైనా జిల్లా రెవెన్యూశాఖ అధికారులు ప్రభుత్వానికి ఆదాయం ఒనగూర్చే ఎక్సైజ్ శాఖకు స్టేషన్ల ఏర్పాటుకు స్థలం కేటాయించాల్సి ఉంది.

ఏడు స్టేషన్ల స్థలాల కోసం విన్నవించాం

- మధుసూదన్, ఈఎస్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, రాయచోటి

జిల్లాలో ఏడు ఎక్సైజ్ స్టేషన్ల కోసం స్థలాలు కేటాయించాలని కలెక్టర్‌కు విన్నవించాము. దీంతో పాటు రాయచోటిలోని ఈఎస్ కార్యాలయానికి కూడా స్థలం కేటాయించాలని కోరాము. లక్కిరెడ్డిపల్లె మినహా మిగిలిన ఏడు స్టేషన్లు అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయి. త్వరలోనే ఈ స్టేషన్లకు స్థలాలు కేటాయిస్తారని ఆశాభావంతో ఉన్నాము.



ఆరుబయట రక్షణ లేని ఎక్సైజ్ స్టేషన్ వద్ద సీజ్డ్ వాహనాలు



విశాఖలో పారాగ్లైడింగ్

» విజయవంతమైన ట్రయల్‌రన్

సాగర్‌నగర్ (విశాఖపట్నం), డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): విశాఖ నగరాన్ని సందర్శించే పర్యాటకులకు సరికొత్త అనుభూతిని ఇచ్చేందుకు రుషికొండ బీచ్‌లో పారాగ్లైడింగ్ అందుబాటులోకి రానుంది. ఏపీ టూరిజం ఆధ్వర్యంలో లెవెన్ అడ్వెంచర్స్ సంస్థ ఆదివారం నిర్వహించిన ట్రయల్‌రన్ విజయవంతమైంది. ఈ బీచ్‌లో ఇప్పటికే బోటుషికార్, స్కూబా డైవింగ్ తదితర అడ్వెంచర్స్ స్పోర్ట్స్ అందుబాటులో వున్నాయి. పారాగ్లైడింగ్ కొత్త అనుభూతిని అందించనుంది. నింగి, నేలను తాకుతూ సముద్రంలో ఎగసిపడే కెరటాలు... మరో పక్క ఎత్తైన కొండలను వీక్షిస్తూ నీలాకాశంలో విహరించడం పర్యాటకులకు మధురానుభూతినిస్తుందని నిర్వాహకులు చెబుతున్నారు.

అనంత పోలీసుల కస్టడీలో బోరుగడ్డ

విచారణలో 'తెలియదు, గుర్తులేదు..' సమాధానాలు

అనంతపురం క్రైం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): వైసీపీ నేత, రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్‌ను అనంతపురం పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న ఆయన్ను ఆదివారం తెల్లవారుజామున అనంతపురం తీసుకొచ్చారు. సీఎం చంద్రబాబు, ఆయన కుటుంబసభ్యులను అసభ్యకరంగా విమర్శిస్తూ బోరుగడ్డ యూట్యూబ్ చానల్‌లో మాట్లాడారని తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని నాలుగో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. విచారణ నిమిత్తం బోరుగడ్డను కస్టడీలోకి తీసుకున్నారు. రాజమండ్రి కోర్టు నుంచి మూడు రోజుల కస్టడీ కోరారు. శనివారం అతనికి వైద్య పరీక్షలు అక్కడే నిర్వహించారు. కాగా, బోరుగడ్డ విషయంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఆయన్ను తెల్లవారుజామున 1.20 గంటల సమయంలో పోలీసుస్టేషన్‌కు తీసుకురాగా.. అప్పటికే అక్కడి లైట్లన్నీ ఆర్పేశారు. వచ్చీ రాగానే అనిల్‌ను లోపలకు తీసుకెళ్లారు. ఆదివారం సైతం పోలీసుస్టేషన్‌కు తాళం వేశారు.



విచారణకు సహకరించని అనిల్

విచారణలో అనిల్ పోలీసులకు సహకరించలేదని సమాచారం. 'తెలియదు.. పెద్దగా గుర్తులేదు..' అనే సమాధానాలు ఇచ్చినట్లు తెలిసింది. ఆదివారం అనంతపురం డీఎస్పీ శ్రీనివాసరావు సమక్షంలో విచారించారు. వీడియోల ఎదుట స్టేట్‌మెంట్‌ను తీసుకున్నట్లు తెలిసింది. అనిల్ గతంలో మాట్లాడిన వీడియోల ఆధారంగా 'నువ్వే కదా ఈ వీడియోలో మాట్లాడింది' అని ప్రశ్నించినట్లు తెలిసింది. 3 రోజుల కస్టడీ తర్వాత అతనికి సోమవారం సాయంత్రం వైద్య పరీక్షలు నిర్వహించి, స్థానిక కోర్టులో హాజరుపరిచిన తర్వాత రాజమండ్రి తీసుకెళ్లాల్సి ఉంటుంది. ప్రయాణ సమయాన్ని చూపి మంగళవారం ఉదయం అక్కడి కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉంది.

బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం

» 11న రాయలసీమ, దక్షిణ కోస్తాలో వర్షాలు



విశాఖపట్నం, అమరావతి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఆదివారం నాటికి స్థిరంగా కొనసాగుతోంది. దీనిపై ఉపరితల ఆవర్తనం ఆవరించి ఉండగా, ఇది పశ్చిమ వాయవ్యంగా పయనించి సోమవారం నాటికి తీవ్ర అల్పపీడనంగా బలపడనుంది. తరువాత కూడా పశ్చిమ వాయవ్యంగా పయనించి ఈనెల 11వ తేదీనాటికి శ్రీలంక, తమిళనాడు తీరాలకు ఆనుకుని నైరుతి బంగాళాఖాతంలోకి ప్రవేశించనుంది. దీని ప్రభావంతో 11వ తేదీన రాయలసీమలో విస్తారంగా, దక్షిణ కోస్తాలో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. కాగా, ఆదివారం కోస్తా, రాయలసీమలో ఎక్కువ ప్రాంతాల్లో మేఘాలు ఆవరించి చెదురుమదురుగా వర్షాలు కురిశాయి. రానున్న 24 గంటల్లో రాష్ట్రంలో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

అన్నదాతలను అప్రమత్తం చేయాలి: కలెక్టర్లకు సీఎం ఆదేశాలు

అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కల్లాల్లో ధాన్యం తడవకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వరి కోతలు వాయిదా వేసుకునేలా అన్నదాతలను అప్రమత్తం చేయాలని ఆదివారం రాత్రి కలెక్టర్లు, జేసీలకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే రైతులు నూర్చిన ధాన్యాన్ని తక్షణమే రైస్ మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో వరికుప్పలు, ధాన్యం తడవకుండా టార్పాలిన్ పట్టాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాలు తగ్గే వరకు రైతులు జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని వ్యవసాయశాఖను ఆదేశించారు.

వెనక'బడి'ంది!



» ఒక్కపాఠశాలకూ దక్కని 5 స్టార్ రేటింగ్

» నాలుగు స్టార్లు దక్కిన బడులూ తక్కువే

» ఏకంగా 398 బడులకు జీరో స్టార్ రేటింగ్

» సర్కారు స్కూళ్లలో సదుపాయాల లేమి

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బడుల్లో చాలాచోట్ల మౌలిక సదుపాయాలు ఉంటే సరైన ఫలితాలు లేవు. అభ్యసన ఫలితాలు బాగున్న చోట సదుపాయాలు అంతంతమాత్రంగా ఉంటున్నాయి. కొన్నిచోట్ల అసలు ఈ రెండూ లేవు. అటు మౌలిక సదుపాయాలు, ఇటు ఫలితాల్లో అత్యుత్తమంగా నిలిచిన బడి రాష్ట్రంలో ఒక్కటీ లేదు. కూటమి ప్రభుత్వం తాజాగా చేపట్టిన అధ్యయనంలో ఈ విషయం వెలుగు చూసింది. ప్రభుత్వ, ఎయిడెడ్ బడుల స్థితిగతులను తెలుసుకునేందుకు మౌలిక సదుపాయాలు, అభ్యసన ఫలితాల (లెర్నింగ్ అవుట్‌కమ్స్)కు ప్రభుత్వం స్టార్ రేటింగ్‌ను ప్రకటించింది. ఏ బడి ఏ స్థాయిలో ఉంది? అనే కోణంలో వివరాలు సేకరించడంతో ఇప్పటివరకూ వైసీపీ ప్రభుత్వం చేసిన ప్రచారం అంతా ఉత్తదేనని తేలిపోయింది. బడుల్లో మౌలిక సదుపాయాలకు 5 స్టార్లు, అభ్యసన ఫలితాలకు 5 స్టార్లు ప్రామాణికంగా ఈ అధ్యయనం నిర్వహించారు. రాష్ట్రంలో మొత్తం ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు 45,087 ఉంటే... వాటిలో ఏ ఒక్కటి కూడా కనీసం ఒక విభాగంలోనూ ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించలేకపోయింది. మరోవైపు సదుపాయాల్లో 87, అభ్యసన ఫలితాల్లో 311 బడులకు అసలు రేటింగే దక్కని (జీరో రేటింగ్) దారుణమైన స్థితిలో ఉన్నాయి.

సొంత భజనతో సరి

రాష్ట్రంలోని ప్రభుత్వ బడులను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దినట్లు గత వైసీపీ ప్రభుత్వం ఘనంగా ప్రచారం చేసుకుంది. 'నాడు- నేడు'తో బడి స్వరూపాన్ని మార్చేశామని జగన్ పదే పదే సొంత భజన చేసుకున్నారు. తీరా ఇప్పుడు మౌలిక సదుపాయాల విభాగంలో ఒక్క పాఠశాల కూడా ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించలేకపోయింది. అదేవిధంగా అభ్యసన ఫలితాల్లో సైతం ఒక్కటీ ఫైవ్ స్టార్ సాధించకపోగా, కేవలం 41 పాఠశాలలు మాత్రమే ఫోర్ స్టార్ సాధించాయి. మిగిలిన 45 వేల పైచిలుకు బడులన్నీ త్రీ స్టార్, అంతకంటే తక్కువ స్థాయికే పరిమితమయ్యాయి.

> విద్యారంగంలో సంస్కరణల పేరుతో జగన్ ప్రభుత్వం చేసిన విధ్వంసం పాఠశాలలను దీన స్థితిలోకి నెట్టేసింది. చదువులను గాలికొదిలి టోఫెల్, బైజూస్, సీబీఎస్ఈ, ఇంటర్నేషనల్ సిలబస్ అంటూ చేసిన ప్రయోగాలు విద్యా ప్రమాణాలను దారుణంగా దెబ్బతీశాయి. విద్యార్థుల హాజరు, ఫలితాలను పట్టించుకోకుండా టీచర్లకు బోధనేతర బాధ్యతలు అప్పగించడంతో పాటు బోధన సమయాన్ని తగ్గించడంతో పిల్లల చదువులు అటకెక్కాయి. 'నాడు-నేడు'తో ప్రభుత్వ పాఠశాలల స్వరూపమే మార్చేస్తామని ప్రగల్భాలు పలికినా.. ఆ పనులు అసంపూర్తిగా వదిలేయడంతో బడుల్లో మౌలిక సదుపాయాలూ అంతంతమాత్రంగానే ఉన్నాయని తేలిపోయింది. గత ప్రభుత్వం తీరుతో ఇప్పుడు పాఠశాలలు సింగిల్ స్టార్ దక్కించుకోవడానికే ఆపసోపాలు పడుతున్నాయి.

స్టార్ రేటింగ్ ఇలా...

మౌలిక సదుపాయాల విభాగంలో రేటింగ్ కోసం 18 అంశాలను ప్రామాణికంగా తీసుకున్నారు. బడిలో మరుగుదొడ్లు, ల్యాబ్‌లు, క్రీడా మైదానం, ప్రహరీ, గ్రంథాలయం, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, తరగతి గదులు, తాగునీరు తదితరాలను పరిశీలించారు. ఒక్కో అంశానికి 5 చొప్పున గ్రేడింగ్ ఇచ్చారు. వీటిలో 90 శాతం గ్రేడింగ్ సాధించిన బడులకు 5 స్టార్లు కేటాయించారు. 30 కంటే తక్కువ ఉంటే ఒక స్టార్ ఇచ్చారు. అభ్యసన ఫలితాల విభాగంలో ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు, గతేడాది పదో తరగతి పరీక్షల ఫలితాలు, ఇటీవల జరిగిన సమ్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షల ఫలితాలను, ఒకవేళ పదో తరగతి లేకపోతే ఫార్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షల ఫలితాలను ప్రామాణికంగా తీసుకున్నారు. ఈ నాలుగు విభాగాల్లో హాజరుకు 40 శాతం, ఫలితాలకు 60 శాతం గ్రేడింగ్ ఇచ్చారు. రెండూ కలిపి 90 శాతం దాటిన బడులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ఇచ్చారు. అంతకంటే తక్కువ ఫలితాలున్న బడులకు 1 నుంచి 4 స్టార్లు కేటాయించారు.

అన్ని జిల్లాల్లోనూ అదే తీరు

ప్రభుత్వ పాఠశాలల స్థితి దాదాపుగా అన్ని జిల్లాల్లోనూ ఒకేలా ఉంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఈ జిల్లాలో 2,913 బడులకు గాను 161 చోట్ల మాత్రమే మౌలిక సదుపాయాలు పరవాలేదన్నట్టుగా ఉన్నాయి. అయితే అభ్యసన ఫలితాలు మాత్రం దిగజారిపోయాయి. ఈ విభాగంలో ఒక్క బడి కూడా నాలుగు స్టార్లు సాధించలేదు. అనకాపల్లి, అనంతపురం, బాపట్ల, కాకినాడ, కర్నూలు, ఎన్టీఆర్, నెల్లూరు, శ్రీసత్యసాయి, విశాఖ జిల్లాల్లోనూ ఒక్క పాఠశాలకూ నాలుగు స్టార్లు దక్కలేదు. ఎక్కువ పాఠశాలలు రెండు, మూడు స్టార్లతోనే సరిపెట్టుకున్నాయి.

బడులకు ఇచ్చిన రేటింగ్‌లు ఇలా..

స్టార్ రేటింగ్	మౌలిక సదుపాయాలు	అభ్యసన ఫలితాలు
జీరో స్టార్	87	311
ఒక్క స్టార్	1,958	14,095
టూ స్టార్	16,816	26,272
త్రీ స్టార్	19,438	4,368
ఫోర్ స్టార్	6,788	41
ఫైవ్ స్టార్	0	0

ఫలితాల్లేని సదుపాయాలెందుకు?

వైసీపీ ప్రభుత్వం బడులను రాజకీయ ప్రచారానికి వాడుకుంది. విద్యార్థుల హాజరు, వారి పరీక్షల ఫలితాలను గాలికొదిలేసింది. నాడు-నేడు పేరుతో బడులకు రంగులు, కుర్చీలు, బెంచీలు అంటూ బోధనను నిర్లక్ష్యం చేసింది. టీచర్లకు నాడు- నేడు పనులు, మరుగుదొడ్ల ఫొటోల బాధ్యతలు అప్పగించి బోధన సమయాన్ని తగ్గించింది. దీనిపై అప్పట్లో ఉపాధ్యాయులు గగ్గోలు పెట్టారు. కానీ జగన్ ప్రభుత్వం వారి ఆందోళనలను పెడచెవిన పెట్టింది. పాఠశాల విద్య అంటే నాడు-నేడు పథకం ఒక్కటేనన్నట్టుగా మార్చేసి, ఫలితాలను దిగజార్చింది.

నవ్య | చిత్రజ్యోతి

పోరాట వీరుడి కథ



విజయ్ సేతుపతి, దర్శకుడు వెట్రిమారన్ కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం 'విడుదల-2'. ఈనెల 20న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. నిర్మాత చింతపల్లి రామారావు ఈ చిత్ర తెలుగు హక్కులను దక్కించుకున్నారు. కాగా, ఈ సినిమా తెలుగు ట్రైలర్‌ను కథానాయకుడు విజయ్ సేతుపతి చెన్నైలో ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్మాత చింతపల్లి రామారావు మాట్లాడుతూ 'పెరుమాళ్ అనే పాత్రలో విజయ్ సేతుపతి అభినయం ఈ చిత్రానికి హైలెట్‌గా ఉండబోతోంది. పెరుమాళ్ పోరాట వీరుడిగా ఎలా మారాడు అనేది ఎంతో ఆసక్తికరంగా ఈ చిత్రంలో వెట్రిమారన్ ప్రజెంట్ చేశారు. తెలుగులో విజయ్ సేతుపతికి ఎందరో అభిమానులు ఉన్నారు. ఈ చిత్రంలో ఎమోషన్స్, యాక్షన్ అన్నీ రియాల్టీకి దగ్గరగా ఉంటాయి. ఇళయరాజా సంగీతం ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా ఉంటుంది' అని అన్నారు. మంజువారియర్, సూరి, భవాని శ్రీ, గౌతమ్ వాసుదేవ్ మీనన్, సూర్య సేతుపతి, అనురాగ్ కశ్యప్, రాజీవ్ మీనన్ తదితరులు ఈ చిత్రంలో నటించారు. కాగా, గతేడాది రిలీజైన 'విడుదల' పార్ట్ 1 చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకొని సూపర్ హిట్‌గా నిలిచింది.

యాక్షన్ థ్రిల్లర్




పూర్వజ్ దర్శకత్వం వహిస్తూ హీరోగా నటిస్తున్న చిత్రం 'కిల్లర్'. పూర్వజ్, ప్రజయ్ కామత్, ఎ.పద్మనాభరెడ్డి నిర్మాతలు. ఈ మూవీ ఫస్ట్ షెడ్యూల్‌ను హైదరాబాద్, వికారాబాద్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరించారు. 10 రోజుల పాటు జరిగిన ఈ షెడ్యూల్‌లో హీరో పూర్వజ్, హీరోయిన్ జ్యోతి పూర్వజ్, ఇతర ప్రధాన తారాగణం పాల్గొన్నారు. ప్రస్తుతం రెండో షెడ్యూల్ షూటింగ్ ప్రారంభిస్తున్నారు. ఈ షెడ్యూల్‌లో మరో హీరో విశాల్ రాజ్ పాల్గొంటారు. రామోజీ ఫిల్మ్ సిటీ, మొయినాబాద్ లోకేషన్స్‌లో జరిగే ఈ చిత్రీకరణలో గౌతమ్, జ్యోతి పూర్వజ్ పాల్గొంటారు.

డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జోసెఫ్ ప్రకాశ్



తెలుగు ఫిల్మ్ టీవీ డ్యాన్సర్స్ అండ్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జోసెఫ్ ప్రకాశ్ ఎన్నికయ్యారు. ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో ప్రకాశ్ భారీ మెజార్టీతో విజయం సాధించారు. అధ్యక్షుడిగా ప్రకాశ్ ఎన్నికవడం ఇది ఐదోసారి. కాగా, జానీని అధ్యక్షుడిగా తొలగించడంతో పాటు ఆయన సభ్యత్వాన్ని కూడా రద్దు చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే జానీపై పోక్సో కేసు విచారణలో ఉండటం, అసోసియేషన్‌లో జానీ ప్రవర్తన అగ్రెసివ్‌గా ఉండేదనే రిపోర్టు నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

మోహన్‌బాబు.. మనోజ్ మధ్య గొడవ?





సినీ నటుడు మంచు మోహన్‌బాబుకు ఆయన చిన్న కొడుకు మనోజ్‌కు మధ్య ఆస్తుల పంపకాల విషయంలో గొడవ జరిగినట్లు మీడియాలో వార్తలు హల్‌చల్ చేశాయి. ఈ విషయం సినీ ఇండస్ట్రీతో పాటు.. అభిమానుల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పహడీషరీఫ్ పరిధిలోని మోహన్‌బాబు ఇంట్లో ఆస్తుల పంపిణీ జరుగుతున్న క్రమంలో స్కూలుకు సంబంధించిన వాటాల్లో విభేదాలు తలెత్తి మోహన్‌బాబు అనుచరులు వినయ్ ఇతర బౌన్సర్లు మనోజ్‌పై, ఆయన భార్య మౌనికపై దాడికి పాల్పడి గాయపరిచినట్లు.. గాయాలతోనే మనోజ్ తన భార్యతో కలసి పహడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసినట్లు వార్తలు వెలువడ్డాయి. ఈ విషయమై మహేశ్వరం డీసీపీని సంప్రదించగా డయల్-100కు కాల్ వచ్చిందని, వ్యక్తిగతంగా ఎవరూ ఫిర్యాదు చేయలేదని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా.. కాలుకు గాయం అయిన మంచు మనోజ్ తన భార్య మౌనికతో కలసి బంజారాహిల్స్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి వచ్చారు. తండ్రితో జరిగిన గొడవ విషయమై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. మనోజ్, మౌనిక మాట్లాడటానికి నిరాకరించారు. కాగా, మనోజ్ ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో డిశ్చార్జి అయ్యారు. మనోజ్‌కు ఎంఎల్‌సీ (మెడికో లీగల్ కేసు) పూర్తి చేసిన వైద్యులు ఆయన ఒంటిపై అనుమానాస్పద దెబ్బలు ఉండటంతో ఆస్పత్రి వర్గాలు పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. కాలు, మెడ భాగంలో గాయాలైనట్లు వైద్యులు నిర్ధారించారని తెలిసింది. సిటీ స్కాన్, అల్ట్రా సౌండ్ పరీక్షలు పూర్తి చేసిన వైద్యులు 24 గంటలు అబ్జర్వేషన్‌లో ఉండాలని సూచించగా.. సోమవారం మరోసారి ఆస్పత్రికి వస్తానని మనోజ్ డిశ్చార్జి అయినట్లు తెలిసింది.

అంతా అబద్ధం : మోహన్‌బాబు

ఆస్తుల పంపకాల్లో మా ఇంట్లో గొడవలు జరిగాయని.. మనోజ్‌ను నేను కొట్టానని ఉదయం నుంచి మీడియాలో షికార్లు చేస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని మోహన్‌బాబు తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. నిజానిజాలు తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు చేయొద్దంటూ మీడియాకు సూచించారు.

- హైదరాబాద్, ఆంధ్రజ్యోతి

14న ఎన్టీఆర్ సినీ ప్రస్థాన వజ్రోత్సవం



నందమూరి తారకరామారావు సినీ ప్రస్థాన వజ్రోత్సవం ఈ నెల 14న పోరంకిలోని మురళీ రిసార్ట్స్‌లో జరుగుతుందని ఆయన కుమారుడు నందమూరి రామకృష్ణ, ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల చైర్మన్ టీడీ జనార్ధన్ పేర్కొన్నారు. గాంధీనగర్‌లోని ఫిల్మ్ చాంబర్ హాల్లో ఆదివారం ఏర్పాటుచేసిన ప్రెస్‌మీట్‌లో టీడీ జనార్ధన్ మాట్లాడుతూ "సినీ, రాజకీయ రంగంలో ఎన్టీఆర్‌కు సాటి లేదు. కృష్ణుడిగా, రాముడిగా నటించి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన తొలిసారి నటించిన 'మనదేశం' చిత్రం 75 ఏళ్లు అయిన సందర్భంగా ఈ వేడుకను ఘనంగా నిర్వహించాలని భావిస్తున్నాం. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, 'మనదేశం' చిత్ర నిర్మాత కృష్ణవేణి, దర్శకుడు ఎల్వీ ప్రసాద్ కుమారుడు రమేశ్ ప్రసాద్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరితో పాటు పలువురు చిత్ర పరిశ్రమ ప్రముఖులు పాల్గొంటారు. తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్, తెలంగాణ ఫిల్మ్ చాంబర్‌తో పాటు 24 క్రాఫ్ట్‌తో పాటు తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది" అని అన్నారు. తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు భరత్‌భూషణ్, సెక్రటరీ దామోదర్ ప్రసాద్, ఫిల్మ్ చాంబర్ అధ్యక్షుడు అనుపమరెడ్డి, ఈసీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

- ధర్నాచౌక్, విజయవాడ (ఆంధ్రజ్యోతి)

మళ్లీ యాక్షన్ మోడ్‌లోకి




ఇటీవలే 'హనీ బన్నీ'తో ప్రేక్షకులను పలకరించారు సమంత. ప్రస్తుతం ఆమె మరో వెబ్ సిరీస్ 'రక్త్‌బ్రహ్మాండ్'లో నటిస్తున్నారు. 'ద బ్లడీ కింగ్‌డమ్' అనేది ఉపశీర్షిక. తాజాగా, కొద్ది గ్యాప్ తర్వాత ఈ సిరీస్ సెట్స్‌లోకి ఆమె తిరిగి అడుగుపెట్టారు. ఈ విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో పంచుకున్నారు. బ్యాక్ టూ యాక్షన్ మోడ్ అని పేర్కొన్నారు. 2018లో విడుదలైన హారర్ చిత్రం 'తుమ్‌బాడ్'తో గుర్తింపు తెచ్చుకున్న అనిల్ బార్వే దర్శకత్వం వహిస్తున్న ఈ ఫ్యాంటసీ వెబ్‌సిరీస్‌ను రాజ్ అండ్ డీకే నిర్మిస్తున్నారు. ఈ నెట్‌ఫ్లిక్స్ సిరీస్‌లో ఆదిత్యరాయ్ కపూర్, అలీ ఫాజల్, వామికా గబ్బీ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

ఒక్కసారి ప్రేమిస్తే చాలు



బాలీవుడ్ సీనియర్ నటి రేఖ రీసెంట్‌గా ఓ రియాల్టీ షోలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. తన కెరీర్, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అనేక అంశాలను పంచుకున్నారు. జీవితంలో ఒక్కసారి మాత్రమే ప్రేమలో పడతారని కవులు తమ రచనల్లో రాస్తే...మరికొందరు మాత్రం ప్రేమకు ఆది, అంతం లేదంటున్నారు. దీనిపై మీ అభిప్రాయం ఏమిటి అని యాంకర్ రేఖను ప్రశ్నించగా..'నా మటుకు, ఆ వ్యక్తి సరైన వాడైతే... ఒక్కసారి ప్రేమిస్తే చాలు' అని బదులిచ్చారు. మరో ప్రశ్నకు సమాధానంగా నిజమైన ప్రేమకు నిర్వచనం చెబుతూ 'ఎవరినైనా ప్రేమించండి, నా వరకైతే నేను మొదట అన్నిటినీ ప్రేమిస్తాను. నా వృత్తిని, నా స్నేహితులను, ఈ ప్రపంచాన్ని, ప్రకృతిని ఇలా...ప్రతీదాన్ని ప్రేమిస్తాను. కానీ, నన్ను నేను ఎక్కువగా ప్రేమిస్తా' అని చెప్పుకొచ్చారు. రేఖ మాటలు విన్న ప్రేక్షకులు ప్రశంసల జల్లు కురిపించారు.



అరకులో మాస్ జాతర

రవితేజ నటిస్తున్న 75వ చిత్రం 'మాస్ జాతర'. 'మనదే ఇదంతా' అనేది ట్యాగ్‌లైన్. 'సామజవరగమన' రచయిత భాను భోగవరపు ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఆఫీసర్ పాత్రలో రవితేజ నటిస్తున్నారని వార్తలొస్తున్నాయి. సినిమా తాజా షెడ్యూల్ డిసెంబరు మూడో వారంలో అరకులో ప్రారంభం కానున్నట్లు సమాచారం. ఆ తరవాత పాడేరు, ఆంధ్రా-ఒడిషా సరిహద్దు లోకేషన్స్‌లో చిత్రీకరణ జరగనున్నట్లు తెలిసింది. ఈ సినిమాకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. రాజేంద్ర ప్రసాద్, నవీన్ చంద్ర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

అసత్య ప్రచారాన్ని ఆపండి

- రెహమాన్ కుమార్తె ఖతీజా



ప్రముఖ సంగీత దర్శకుడు ఏ.ఆర్.రెహమాన్ తన భార్య సైరా బానుతో విడిపోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆయనపై పలు ఊహాగానాలు వస్తూనే ఉన్నాయి. వీటిని ఎప్పటికప్పుడు రెహమాన్ కుటుంబ సభ్యులు తిప్పికొడుతూనే ఉన్నారు. అయితే రీసెంట్‌గా మరో వార్త వైరల్ అవుతోంది. వైవాహిక బంధానికి స్వస్తి పలికిన రెహమాన్.సంగీతానికి కొంత కాలం దూరంగా ఉండనున్నారంటూ కోలీవుడ్ మీడియాలో వార్తలొచ్చాయి. రెహమాన్ మ్యూజిక్‌ని మిస్ అవ్వాల్సిందేనా? అంటూ సోషల్ మీడియాలో ఆయన అభిమానులు పోస్టులు పెట్టారు. ఈ వార్తలపై ఇప్పటికే రెహమాన్ కుమార్తె ఖతీజా 'ఎక్స్' వేదికగా స్పందించారు. అయినా రూమర్లు ఆగకపోవడంతో ఇన్‌స్టాగ్రామ్ వేదికగా మరోసారి రియాక్ట్ అయ్యారు. 'దయచేసి అసత్య ప్రచారాన్ని ఆపండి' అని విజ్ఞప్తి చేశారు. వార్తను ప్రచురించిన ఓ మీడియాను కోట్ చేస్తూ అలా రాయడం సబబు కాదన్నారు.

అధ్యాపక జిల్లా సంఘం ఎన్నిక ఏకగ్రీవం



నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు

కలికిరి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ డిగ్రీ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల జిల్లా సంఘం (జీసీటీఏ) ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఆదివారం స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ ఆవరణలో జీసీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మలిగి రాఘవ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జి. వెంకట కృష్ణయ్య పర్యవేక్షణలో ఎన్నికలు జరిగాయి. అన్నమయ్య జిల్లా పరిధి బీటీ కళాశాల (మదనపల్లె), ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (మదనపల్లె), ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (వాయల్పాడు), సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పీలేరు), ఎస్‌డబ్ల్యు మహిళా రెసిడెన్షియల్ కళాశాల (కలకిరి), కోడూరు, రాజంపేట, రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, రాయచోటి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలల ఆఫీస్ బేరర్లు, ప్రాథమిక సభ్యులు ఈ ఎన్నికల్లో పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షురాలిగా జె.మోహనల్లి (జీడీసీ ఉమెన్స్ మదనపల్లె), కార్యదర్శిగా డాక్టర్ కె.శ్రీనివాసులు రెడ్డి (ఎస్‌జీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పీలేరు), మహిళా కార్యదర్శిగా డాక్టర్ ఎస్.గులాబ్‌జాన్ (మహిళా రెసిడెన్షియల్ కళాశాల, కలికిరి), కోశాధికారిగా బి.కిరణ్‌కుమార్ (ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాయచోటి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా నూతన కార్యవర్గానికి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ డి.శ్రీనివాసులు ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించారు.

గుంజననదిలో శవం లభ్యం

కన్నెగుంట గిరిజన కాలనీ వాసిగా గుర్తింపు



పీరయ్య శవాన్ని వెలికితీస్తున్న బంధువులు

రైల్వేకోడూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): గుంజననదిలో ఆదివారం ఓ శవం లభ్యమైంది. విచారిస్తే కన్నెగుంట గిరిజన కాలనీ వాసి తుపాకుల పీరయ్య (70)గా గుర్తించారు. వివరాలిలా ఉన్నాయి.... ఈ నెల 6న రెడ్డివారిపల్లె సమీపంలోని ఓ రైతు మామిడి తోటలో కాపలా ఉంటున్న తన కుమార్తెను చూసేందుకు పీరయ్య గుర్రపాళెం గిరిజన కాలనీ మీదుగా వెళ్లాలని రైల్వేకోడూరుకు వచ్చారు. పట్టణంలోని వెంకయ్యస్వామి ఆలయం సమీప నదిని దాటుకుని గుర్రప్పపాళెం గిరిజన కాలనీకి వెళ్లాల్సి ఉంటుంది. నది ప్రవాహంలో ఉందని తెలియక దిగేశాడు. దీంతో ప్రవాహంలో కొట్టుకుపోయాడు. అప్పటి నుంచి కనిపించని పీరయ్యను బంధువులు వెతుకుతుండగా చిట్వేలి రూటులో ఉన్న గుంజననదిలో శవమై తేలాడు. సమాచారం తెలుసుకున్న బంధువులు రైల్వేకోడూరు చేరుకుని శవాన్ని కన్నెగుంట గిరిజన కాలనీకి తరలించారు. పోలీసులు విచారిస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు



రాజంపేట టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): గొల్లపల్లెలో నిర్మలాదేవి(48) అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు మన్నూరు ఇన్‌చార్జి సీఐ ఎల్లమరాజు తెలిపారు. తాళ్లపాక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు నాగేశ్వరనాయక్ భార్య నిర్మలాదేవి శనివారం ఉదయం మరణించింది. అయితే గుట్టుచప్పుడు కాకుండా అంత్యక్రియలు చేయడానికి ఓ వాహనాన్ని ఏర్పాటు చేయడంతో స్థానికులకు విషయం తెలిసింది. దీంతో కొందరు పోలీసులు, మీడియాకు ఫిర్యాదు చేశారు. ప్రధానంగా భర్తపైనే అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేయడంతో మీడియా ప్రతినిధులు అక్కడికి వెళ్లి ఈ సంఘటనను ఫొటోలు తీస్తుండగా మీడియా ప్రతినిధులపై ఉపాధ్యాయుడు బంధువులు దాడి చేయడానికి ప్రయత్నించారు. సెల్‌ఫోన్లను లాక్కుని కిందపడేసి పగులగొట్టడానికి ప్రయత్నించారు. ఎస్‌ఐ లక్ష్మీప్రసాద్‌రెడ్డి అక్కడికి చేరుకుని వివరాలు అడుగుతుండగా ఎస్‌ఐపై కూడా టీచర్ బంధువులు వాగ్వాదానికి దిగారు. వెంటనే సీఐ ఎల్లమరాజు జోక్యం చేసుకుని విషయాన్ని డీఎస్పీకి తెలిపి ఈ మృతిపై అనుమానాస్పద స్థితిలో కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతురాలి భర్త నాగేశ్వరనాయక్‌పై గతంలో అనేక ఆరోపణలు ఉండడం గమనార్హం. ఈయన అనేక పాఠశాలల్లో పనిచేస్తుండగా విద్యార్థినులను వేధింపులకు గురి చేశారన్న అభియోగంపై పోలీసుస్టేషన్లలో కూడా ఫిర్యాదులు ఉన్నాయి. ఈ విషయమై సీఐను వివరణ కోరగా ఈ మృతిపై ఉన్నతాధికారులకు తెలిపి పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టును బట్టి నిందితులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వ అలసత్వం

● కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ తులసిరెడ్డి


ప్రొద్దుటూరు టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎస్.తులసిరెడ్డి విమర్శించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద విలేకరులతో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చేది గోరంత, లాక్కునేది కొండంతగా పాలన సాగుతోందని విమర్శించారు. ఉచితగ్యాస్ పథకం ద్వారా ఏడాదికి రూ.2,624 కోట్లు ఖర్చు కాగా కరెంటు సర్దుబాటు చార్జీలపేరుతో రూ.15,485 కోట్లను ప్రజల నుంచి ప్రభుత్వం దోచుకుంటోందని విమర్శించారు. ఊరూరా బెల్టుషాపులు ఉన్నా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఉచిత ఇసుక విధానం ప్రజలకు భారంగా మారిందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆడవాళ్లకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పీఎండీ నజీర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

లారీ, బైక్ ఢీ - వ్యక్తికి గాయాలు

సిద్దవటం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): లారీ, బైక్ ఢీకొనడంతో వ్యక్తికి గాయాలయ్యాయి. వివరాల్లోకెళితే... కడప - చెన్నై జాతీయ రహదారిపై బొగ్గిడివారిపల్లె వాసి సురేష్‌కుమార్‌రెడ్డి బైక్‌పై వెళుతున్నాడు. ఇంతలో పూణె నుంచి చెన్నైకి వెళుతున్న లారీ ఢీకొంది. ప్రమాదంలో తలకు బలమైన గాయాలు తగలగడంతో 108లో వైద్య పరీక్షలకు కడప రిమ్స్‌కు స్థానికులు తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు విచారిస్తున్నారు.


భగవద్గీతను పఠించాలి

భక్తి వికాసస్వామి మహరాజ్



ప్రొద్దుటూరు టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రశాంత జీవనానికి ప్రతి ఒక్కరూ భగవద్గీతను పఠించాలని శ్రీమద్ భక్తివికాసస్వామి పేర్కొన్నారు. ఆదివారం ఇస్కాన్ మందిరంలో భగవద్గీతపై ఆయన ప్రవచనాలు వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవద్గీతను చదవడం వలన లాభం, మంచి నడవడిక అలవడుతాయన్నారు. కాగా సోమవారం ఉదయం 8 గంటలకు ఇస్కాన్, సాయంత్రం 6 గంటలలకు బొల్లవరం ఆంజనేయస్వామి విగ్రహం వద్ద స్వామివారి ప్రచనాలు ఉంటాయని, ఇస్కాన్ నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో దీక్షా గురువు శ్రీదండి సన్యాని భక్తి వికాస స్వామి శిక్ష గురువు శ్రీమద్ మదిరేసుదాసు, భక్తులు పాల్గొన్నారు.

వేదపారాయణం... లోక కల్యాణం



● వేద విద్యను బోధిస్తున్న శైవాగమ వేద పాఠశాల

● ప్రముఖ ఆలయాల్లో అర్చకులుగా రాణిస్తున్న విద్యార్థులు

ప్రొద్దుటూరు టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు వేదాలు తోడ్పడతాయి. సంస్కృతీ సంప్రదాయాలను కాపాడే వేదాలన్నా, అర్చకులన్నా ప్రజల్లో ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. కేవలం పూజలు నిర్వహించడం అర్చకుల విధి. స్వామివారికి అర్చనలు, అభిషేకం, కల్యాణం వంటి పూజా కార్యక్రమాల నిర్వహణ గురించి వేదాలు బోధిస్తాయి. వేదాలు అభ్యసించిన అర్చకులు పూజలు నిర్వహించగలరు. వేద విద్యను నేర్పించడానికి అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆదిశైవాగమ వేద పాఠశాలలు నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలలో శివునికి అర్చనలు మొదలు విగ్రహ ప్రతిష్ఠ వరకు అన్ని రకాల కైంకర్యాల గురించి విద్యార్థులకు నేర్పిస్తారు. రాష్ట్రంలో శైవాగమంలో వేద విద్యను అందిస్తున్న ఏకైక పాఠశాల. 1982లో ప్రారంభమైన వేద పాఠశాల నిధుల కొరతతో రెండుసార్లు మూతపడింది. 1997 నుంచి నిరాటంకంగా కొనసాగుతోంది. రాయలసీమ జిల్లాలు సహా తెలంగాణ విద్యార్థులు ఇక్కడ వేద విద్యను చదు వుతున్నారు. ప్రస్తుతం వేద పాఠశాలలో 24 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఆలయం వద్ద వేద పాఠశాల విద్యార్థులకోసం ప్రత్యేక భవనం నిర్మించారు.



విద్యార్థులకు వేద విద్యను బోధిస్తున్న దృశ్యం

ఆరేళ్ల విద్యాబోధన

శైవాగమ వేద పాఠశాలలో ఆరేళ్లు వేద విద్యను బోధిస్తారు. 5వ తరగతి చదివి 12 నుంచి 18 ఏళ్లలోపు వారు వేద విద్యకు అర్హులు. వీరికి ప్రవేశ, వర, ప్రవర విభాగాలుగా విభజించి బోధన కొనసాగిస్తారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులైతేనే పైతరగతులకు పంపుతారు. విద్యార్థులకు వేద విద్య, భోజన వసతిని ఉచితంగా అందజేశారు. విద్యార్థులకు అవసరమైన నిత్యావసర వస్తువులను నెలకొకసారి ఉచితంగా ఇస్తారు. దేవదాయ శాఖ సీజీఎఫ్ నిధులు, అగస్త్యేశ్వరస్వామి ఆలయం నిధులతో వేద పాఠశాల కొనసాగుతోంది. సీజీఎఫ్ నిధులు రాకపోవడంతో ఆలయ నిధుల ద్వారా వేద పాఠశాల అవసరాలు తీరుస్తున్నారు అధికారులు.

విద్యార్థుల దినచర్య

ఉదయం 5 గంటల నుంచి ప్రారంభం అవుతుంది. యోగా చేసి స్నానపానాదులు ముగిసిన తర్వాత శివునికి సుప్రభాత సేవ నిర్వహిస్తారు. 7.30 గంటలకు సంధ్యావందనం నిర్వహించి గంట పాటు స్టడీ అవర్స్ నిర్వహిస్తారు. అల్పాహారం తీసుకున్న తర్వాత 9 నుంచి 12 గంటల వరకు విద్యాబోధన కొనసాగుతుంది. 12.30 గంటలకు సంధ్యావందనం, భోజనం ఉంటుంది. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు తరగతులు కొనసాగుతాయి. సాయంత్రం 6 గంటలకు సంధ్యావందనం చేసి 6.30 నుంచి 8 గంటల వరకు స్టడీ కొనసాగుతుంది. 8.30 గంటలకు భోజనం తిని నిద్రకు ఉపక్రమిస్తారు.

వేద విద్య అభ్యసించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇస్తారు. దీంతో విద్యార్థులు ఎక్కడైనా అర్చకత్వం చేసుకునే అవకాశం ఉంటుంది. ఇక్కడ వేద విద్య అభ్యసించిన వారు రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో అర్చకులుగా విధులు నిర్వహిస్తున్నారు. కర్ణాటక సహా ఇతర రాష్ట్రాల్లోని పెద్ద పెద్ద ఆలయాల్లో అర్చకులుగా పనిచేస్తున్నారు.

సీఎన్‌జీ నిధులు మంజూరు చేయాలి



వేద పాఠశాల నిర్వహణకు నెలకు రూ.90 వేలు ఖర్చు అవుతోంది. దేవదాయశాఖ నుంచి రూ.40 లక్షల సీఎన్‌జీ నిధులు రావాల్సి ఉంది. అధికారులకు లేఖ రాసినా స్పందించడంలేదు. ఆ నిధులు కేటాయిస్తే విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పించవచ్చు.

కొత్తమిద్దె రఘురామిరెడ్డి, శివాలయం చైర్మన్

వేద విద్యను కాపాడుకోవాలి



విలువైన వేద విద్యను అంతరించిపోకుండా కాపాడుకోవాలి. సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు వేద విద్య దోహదపడుతుంది. మానవునికి మాధవుడికి అనుసంధాన కర్తగా వ్యవహరించడమే అర్చకుల విధి. వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడాలి.

వి.వెంకటేష్‌శర్మ, గురువు

అర్చకునిగా రాణిస్తా



అర్చకత్వంపై ఆసక్తితో వేద పాఠశాలలో చేరా. శిక్షణ పూర్తి చేసుకుని అర్చకత్వంలో రాణిస్తా. అర్చకత్వం, పూజలు, విధి విధానాల గురించి ఇక్కడ నేర్పిస్తున్నారు. పూర్తిగా నేర్చుకుని వేదాలను ఇతరులకు బోధిస్తూ నేర్చుకుంటే కలిగే ఫలితాలను వివరించి వారిలో చైతన్య తెస్తాను.

రాకేష్‌శర్మ, విద్యార్థి

విద్యావ్యవస్థను వైసీపీ సర్వనాశనం చేసింది

టీడీపీ అభివృద్ధి చేస్తుంటే వైసీపీ బురద చల్లే ప్రయత్నం

టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యావ్యవస్థను వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివారెడ్డి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే వైసీపీ బురద చల్లే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. ఆదివారం శ్రీనివాసరెడ్డి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని పరిస్థితులు టీడీపీ ప్రభుత్వం గాడినపెడుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు శాంతిభద్రతలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. రాష్ట్రానికి గూగుల్, ఆపిల్‌లాంటి ఎన్నో సంస్థలు తీసుకువస్తున్నట్లు తెలిపారు. టీడీపీ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే వైసీపీ నేతలు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పేరెంట్స్ విద్యార్థుల సమావేశం ఒకపండుగ వాతావరణంలో జరగిందన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా నాశనం చేసిందని ఆరోపించారు. నాడు నేడు పేరుతో వైసీపీ నేతలు అవినీతికి పాల్పడ్డారని తెలిపారు. అంజద్‌బాషా పరిస్థితి ప్రజలందరికీ తెలుసునన్నారు. అయితే ఎన్నికల సమయంలో అంజద్‌బాషాను చూసి కాదు నన్ను చూసి ఓట్లు వేయాలని జగన్ ప్రకటన అంజాద్ పరిస్థితి తెలుస్తుందన్నారు. కడపలో తాగునీటిసమస్య ఉందో, లేదో మాతో వస్తే మేం నిరూపిస్తామన్నారు. అంజద్‌బాషా చేసిన అవినీతి అక్రమాలు అన్నీ ఇన్నీ కావని ఆరోపించారు. ప్రతి కాంట్రాక్టులోనూ 8 శాతం కమీషన్లు తీసుకున్నారని సొంత పార్టీ కార్పొరేటర్లే లబోదిబో మంటున్న విషయం గుర్తు చేశారు. మినిస్టరు కాలనీలో ఎంతమంది మోసపోయారో చెప్పాలని ప్రశ్నించారు. గతంలో అంజాద్‌బాషా మాట్లాడిన మాటలకు నేనుకాక ఇంకెవరున్నా అంజద్‌బాషా, అతని తమ్ముడు అహ్మద్‌బాషాను దున్నపోతు మీద ఊరేగిస్తారని మండిపడ్డారు. ప్రజా సమస్యలు మాట్లాడడానికి మా ప్రభుత్వం గళం విప్పుతుందని స్పష్టం చేశారు. మాజీ ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా ఆరోపనలు చేసే ముందు వళ్లు దగ్గర పెట్టుకోవాలని మా కార్యకర్తలు సహనం కోల్పోతే తాను ఏమీ చేయలేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం

అడ్డుకున్న రెవెన్యూ సిబ్బంది ● వెనక్కు పంపిన వాహనాలు



పాములూరు గుట్ట వద్ద చదునుచేసిన ప్రభుత్వ భూమి

వేంపల్లె, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): పాములూరు గుట్టలో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తుండగా రెవెన్యూ సిబ్బంది అడ్డుకున్నారు. వేంపల్లె వాసి టీడీపీ జిల్లా మాజీ కార్యదర్శి ఎద్దుల శేషారెడ్డి ఎక్స్‌కవేటర్‌ను తీసుకెళ్లి భూమిని చదును చేస్తున్నాడు. విషయం తెలుసుకున్న రెవెన్యూ సిబ్బంది పనులు నిలిపివేయించి ఎక్స్‌కవేటర్‌ను పంపించారు. సుమారు రూ.40లక్షల విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటుండగా అధికారులు ఆదివారం నిలిపిన ఘటన చోటుచేసుకుంది. అధికారులు, స్థానికుల సమాచారం మేరకు వివరాల్లోకెళితే...

వేంపల్లె సమీపంలోని పాములూరు గుట్ట కొండల మధ్యలో భూమిని ఆదివారం టీడీపీ నేత శేషారెడ్డి చదునుచేస్తుండగా తహసీల్దార్ హరినాథ్‌రెడ్డి దృష్టికి వెళ్లింది. ఆయన ఆదేశాల ప్రకారం వీఆర్వో నాగేంద్ర పరిశీలించి సుమారు 5 నుంచి 8 ఎకరాల ప్రభుత్వ భూమిని చదునుచేసినట్లు గుర్తించారు. పనులు చేస్తున్న ఎక్స్‌కవేటర్‌ను అడ్డుకున్నారు. పట్టా ఉన్నాయని చెబితే చూపాలని కోరగా ఎలాంటి పత్రాలు లేకపోవడంతో ఎక్స్‌కవేటర్‌ను, ఇతర వాహనాలను అక్కడి నుంచి పంపించారు. దీంతో అక్కడ సుమారు రూ.40లక్షల విలువైన 5 నుంచి 8 ఎకరాలు కబ్జాకు గురికాకుండా అధికారులు నిలువరించారు.

పట్టా కోసం దరఖాస్తు చేసుకున్నాం

పాములూరు గుట్ట వద్ద 513 సర్వేనెంబర్‌లోని భూమి పట్టాలివ్వాలని కుటుంబ సభ్యులతో కలిసి దరఖాస్తు చేసుకున్నామని టీడీపీ నేత శేషారెడ్డి తెలిపారు. కొన్నేళ్లుగా ఆ భూమి తమ అధీనంలో సాగుచేసుకుంటున్నామని గతంలో పట్టా కోసం దరఖాస్తు చేసుకోగా కాంగ్రెస్, వైసీపీ ప్రభుత్వాలు తమ ఫైల్‌ను పక్కనపెట్టాయన్నారు. ప్రస్తుతం కలెక్టర్‌కు పట్టా కోసం దరఖాస్తు చేసుకున్నాం, పట్టా ఇప్పించాలని అధికారులను కోరాము.

ఈ విషయంపై తహసీల్దార్ హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో చదునుచేస్తున్నట్లు ఫిర్యాదు అందడంతో వెంటనే పనులు నిలిపివేయించామన్నారు. అసైన్‌మెంట్ కమిటీ ద్వారా నిబంధనల మేరకు పట్టా పొంది ఉంటే రికార్డులు తీసుకురావాలని సూచించామమన్నారు. రికార్డులు లేకుండా ప్రభుత్వ భూముల్లో పనులు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

ఉచితం పేరుతో దళారుల దోపిడీ



ట్రాక్టర్లను తనిఖీ చేస్తున్న పోలీసులు

ఒంటిమిట్ట, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఉచిత ఇసుక రవాణా ముసుగులో దళారులు ఇసుక అక్రమ రవాణాను పెద్దఎత్తున కొనసాగిస్తున్నారు. గొల్లపల్లెలో పెన్నానది నుంచి ఇసుకను ఉచితంగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ఇసుక రీచ్‌ను ఏర్పాటు చేసింది. అదే అదునుగా దళారులు రాత్రీ పగలు తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా చేపడుతున్నారు. క్వారీ వద్ద సచివాలయం సిబ్బంది ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పనిచేస్తున్నారు. ఇసుకను తీసుకెళ్లేందుకు ప్రభుత్వానికి రూ.136 లోడింగ్ చార్జి చెల్లించి సచివాలయంలో పేర్లు నమోదు చేసుకుని తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. వీరితో పాటు గొల్లపల్లె పంచాయతీ ప్రజలకు ఉచితంగా ఇసుక రవాణా సరఫరా చేస్తారని, గొల్లపల్లె పంచాయతీ గ్రామస్థులు సచివాలయంలో తమ అవసరాల కోసం నమోదు చేసుకుని రసీదు పొందాలని అధికారులు తెలిపారు. వీటన్నింటినీ తుంగలో తొక్కి చుట్టుపక్కల మండలాల నుంచి కొందరు ట్రాక్టర్లు యజమానులు ఎలాంటి రసీదు లేకుండానే నేరుగా ఇసుకను పెద్దఎత్తున అక్రమ రవాణా చేపడుతున్నారు. నేరుగా నదిలోకి ట్రాక్టర్లను వెళ్లకుండా నదికి కిలోమీటరు దూరంలో డంపింగ్ కేంద్రంలో ఇసుకను డంపింగ్ చేసి అక్కడి నుంచి ప్రజలకు పంపిణీ చేసేందుకు అధికారులు సన్నాహాలు చేపట్టారు. నదిలోకి ఎటువంటి ట్రాక్టర్లు వెళ్లకుండా పోలీసు పహారా ఏర్పాటు చేసి అనుమతి ఉన్న వాహనాలను మాత్రమే అనుమతిస్తున్నారు. ఉచిత ఇసుక ముసుగులో అక్రమ వ్యాపారం చేపట్టడం మండలంలో ఇసు క అక్రమ రవాణాపై విమర్శలు నెలకొన్నాయి.

డంపింగ్ కేంద్రంలో దొరకని ఇసుక

గొల్లపల్లె ఇసుక కేంద్రంలో ఇసుకను డంపింగ్ చేప ట్టి అక్కడి నుంచి వాహనాలకు లోడింగ్ ప్రక్రియను అధికారులు చేపట్టారు. కానీ 10 రోజులుగా డంపింగ్ కేంద్రంలో ఇసుకను తోలేందుకు అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో అనుమతులు లేకుండానే నేరుగా ట్రాక్టర్లు నదిలోకి దిగి ఇసుకను అక్రమ రవాణా చేపడుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

ఇసుక అక్రమ రవాణా చేపడితే చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం దర్జీపల్లెలోని ఇసుక క్వారీలను పరిశీలించారు. ఆదివారం సచివాలయ సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ట్రాక్టర్ల యజమానులు పెద్దఎత్తున ఎటువంటి రసీదు లేకుండానే నదిలోకి వెళ్లడంతో ఎస్‌ఐ తమ సిబ్బందితో వెళ్లి ఇసుకను అక్రమ రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని, సచివాలయంలో అనుమతి పొందిన వారికే ఇసుక రవాణా చేసుకోవాలని ఆయన సూచించారు.

వివాహిత ఆత్మహత్య

రాయచోటిటౌన్, డిసెంబరు8(ఆంధ్రజ్యోతి): స్థానిక రాయుడుకాలనీ వాసి , వివాహిత ఇంద్రజ (30) శనివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసు కథనం మేరకు వివరాల్లోకి వెళితే.... గాలివీడు రోడ్డులో నివాసం ఉంటున్న వెంకట్రమణ కుమార్తె ఇంద్రజను 15 ఏళ్ల కిందట కడప జిల్లా చెన్నూరులో వివాహం చేశారు. భార్యాభర్తలకు మనస్పర్థలు వచ్చి రెండేళ్లగా ఇంద్రజ ఇద్దరు కుమారులతో కలిసి రాయచోటిలోని రాయుడుకాలనీలో ఉంటోంది. ఈమె తండ్రి రెండేళ్ల కిందటే మృతి చెందాడు. ఈమె తల్లి ప్రస్తుతం గల్ఫ్ దేశమైన కువైత్‌లో ఉంది. ఈ క్రమంలో శనివారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్‌ఐ నరసింహారెడ్డి, సిబ్బంది సంఘటనపై విచారించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రాయచోటి ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

వ్యక్తి అదృశ్యం - కేసు నమోదు



విజయకుమార్ ఫైల్ ఫొటో

కడప(క్రైం)డిసెంబరు8(ఆంధ్రజ్యోతి): స్థానిక ఆశోక్ నగర్ వాసి నల్లబల్లి విజయకుమార్ అదృశ్యమైనట్లు చిన్నచౌకు ఎస్‌ఐ రాజరాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఆశోక్ నగర్‌కు చెందిన విజయకుమార్ కేబుల్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. ఈనెల 7వతేదీ రాత్రి ఇంటిముందు బైకు సెల్ ఫోన్‌లు పెట్టి వెళ్లి పోయాడు. భార్య జగదీశ్వరి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపా రు. ఆచూకీ తెలిసిన వారు 9121100520. 9121100521. 9121100522 సమాచారం ఇవ్వాలని కోరారు.

నేడు రామాపురంలో ప్రజా దర్బార్

రామాపురం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఉదయం 9.30 గంటలకు నిర్వహించనున్న ప్రజా దర్బార్‌కు రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హాజరు అవుతున్నట్లు ఎంపీడీవో జాషువా తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళితే అక్కడే పరిష్కరిస్తారన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలానికి చెందిన అన్ని శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో హాజరుకావాలని కోరారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన



వీధుల్లో బ్లీచింగ్ చల్లుతున్న టీడీపీ యువనాయకుడు

రామాపురం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బీదవాండ్లపల్లెలో ఆదివారం టీడీపీ యువ నాయకుల ఆధ్వర్యంలో వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించామని రాయచోటి నియోజకవర్గ సోషల్ మీడియా కార్యదర్శి ముడి నందకిశోర్‌నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిట్రాజు రామాంజులునాయుడు, వినయ్‌నాయుడు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

బీసీ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారం



బోరు పనులు ప్రారంభిస్తున్న శ్రీనివాసులు

రామాపురం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నల్లగుట్టపల్లి బీసీ కాలనీలో దేరంగుల శ్రీనివాసులు సొంత నిధులతో బోరు వేశారని, ఈ బోరులో 2 1/2 నీరు పండడంతో గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారమైందని నల్లగుట్టపల్లె టీడీపీ నాయకులు ఎస్ఆర్‌ఆంజనేయరెడ్డి, శ్రీనివాసులు, సూరం శివారెడ్డి, అయోధ్యాపురం పట్టాభిరెడ్డి, గంగిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప, చప్పిడి వెంకి, చప్పిడి రాంమోహన్, చప్పిడి కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా టీడీపీ నాయకులు గాలివీటి సురేందర్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకట్రమణ పాల్గొన్నారు.

నేడు రైతులకు అవగాహన సమావేశం

సుండుపల్లె, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా మామిడి ఇతర పండ్ల తోటలు సాగు చేసే రైతులకు సోమవారం మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు సమీపంలో అవగాహన సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు రైతు మిత్ర సేవా సంఘం మండల అధ్యక్షుడు సుబ్బరామరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం మామిడి పంటకు 2024-25 పంటల బీమా నమోదు ప్రక్రియ ప్రారంభించిందని, ఈ విషయంపై అవగాహన కల్పించేందుకు సమావేశంనిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అనంతపురం గంగమ్మకు సుగవాసి పూజలు

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మను ఆదివారం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చెల్లు వంశీయులు ప్రసాదుబాబుకు ఆహ్వానం పలికి అమ్మవారి సన్నిధిలో పూజలు నిర్వహించి సన్మానించారు. ఆలయ ఈఓ శ్రీనివాసులు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

ఎక్కడ వేసిన గొంగళి అక్కడే..!

- 38 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని మార్కెట్ యార్డ్
- కార్యకలాపాల ఊసు కరువు
- శిథిలావస్థలో నిర్మాణాలు
- అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిన ఆవరణ

ప్రారంభం నుంచి ఇప్పటి వరకు పది మంది చైర్మన్లుగా పదవులు అనుభవించినా లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డు అభివృద్ధికి నోచుకోలేదు. ఎలాంటి కార్యకలాపాలు లేకపోవడంతో రైతుల కోసం నిర్మించిన షెడ్లు తదితరాలు నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుకున్నాయి. సిబ్బంది టోలు వసూలు చేసుకుంటూ వేతనాలకు సరిపెట్టుకుంటున్నారు.



లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డ్ కార్యాలయ భవనం

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి); లక్కిరెడ్డిపల్లె తాలూకాగా ఉన్నపుడు గాలివీడు, రామాపురం, చక్రాయపేట, లక్కిరెడ్డిపల్లె మండలాలకు సంబంధించిన దాన్యం,పశువులు,కూరగాలు మార్కెట్ యార్డ్‌లో అమ్మకాలు,కొనుగోలు చేసుకోవచ్చన్న ఉద్దేశంతో 1982లో అప్పటి ఎమ్మెల్యే గడికోట రామసుబ్బారెడ్డి కృషితో ప్రభుత్వం మార్కెట్ యార్డు ఏర్పాటుకు 17 ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. అప్పటిలో నిధులు లేకపోవడంతో పనులు ప్రారంబించలేదు 1998లో ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి ఆ స్థలంలోని 9 ఎకరాల్లో ప్రహరీ గోడ, కార్యాలయ భవనం, షెడ్డు నిర్మాణానికి కృషి చేశారు. అయితే , అప్పటి నుంచి ఇప్పటి వరకు మార్కెట్‌యార్డ్‌లో ఎలాంటి కార్యకలాపాలు ప్రారంబించిన పాపానపోలేదు. అయినా, ప్రభుత్వాలు మారినప్పుడల్లా మార్కెట్ యార్డు చైర్మన్ మాత్రం ప్రభుత్వం నియమిస్తోంది. మార్కెట్‌యార్డ్ ఏర్పాటు చేసి 38 ఏళ్ల కాగా, ఇప్పటి వరకు 10 మంది చైర్మన్లుగా వ్యవహరించారు. కార్యాలయంలో సుమారు పది మంది దాకా సిబ్బంది పని చేసేవారు. ప్రస్తుతం ఒక రెగ్యులర్, ఐదుగురు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరు కూడా వేంపల్లె-రాయచోటి రహదారిలో ధాన్యం, పశువులు తరలించే వాహనాల నుంచి సెస్సు వసూలు చేసి వారి జీతాల వరకు సరిచేసుకుంటున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. గతంలో మార్కెట్ యార్డ్‌లో ధాన్యం, కూరగాయలు, పశువుల సంతలు జరుగుతాయని బోర్డు కూడా వేశారు అందుకోసం పెద్ద షెడ్డు నీళ్ల తొట్లు ఏర్పాటు చేశారు ఆ షెడ్డు శిథిలావస్థకు చేరుకోగా, ప్రస్తుతం అది మందుబాబులకు నిలయంగా మారింది. బోరు తుప్పుపట్టిపోయింది. వాటి గురించి పట్టించుకునే నాథులే లేరు. ప్రస్తుతం ఈ 18 ఎకరాల భూమి నిరుపయోగంగా మారింది ప్రస్తుత ప్రభుత్వమైనా లక్కిరెడ్డిపల్లె మార్కెట్‌యార్డ్ అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలు,రైతులు కోరతున్నారు.



నిరుపయోగంగా రేకుల షెడ్డు



యార్డు ఆవరణలో మద్యం సీసాలు

టోల్‌గేట్ ఆదాయం జీతాలకు సరి

మార్కెట్‌యార్డ్‌కు ఎలాంటి ఆదాయ వనరులు లేవు. టోల్‌గేట్ ద్వారా వచ్చే మొత్తం సిబ్బంది జీతాలకు మాత్రమే సరిపోతోంది మార్కెట్ యార్డ్ అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకొని పశువుల సంత,కూరగాయాలు సంత ఏర్పాటు చేస్తే అభివృద్ధి జరుగుతుంది.

\- సూపర్‌వైజర్

స్కౌట్‌మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు నాయకులుగా ఎదగాలి

రాయచోటిటౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): స్కౌట్ మాస్టర్లు, కెప్టెన్లు నాయకులుగా ఎదగాలని స్కౌట్ అండ్ గౌడ్ రాష్ట్ర స్థాయి అధికారులు సూచించారు. రాయచోటి పట్టణ పరిధిలోని అర్చనా విద్యాసంస్థల్లో ఈ నెల 2 నుంచి 8వ తేదీ వరకు 7 రోజుల పాటు స్కౌట్ జిల్లా సెక్రటరీ మడితాడు నరసింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్ల బేసిక్, అడ్వాన్సుడ్ శిక్షణ కార్యక్రమం ఆదివారం ముగిసింది. బేసిక్ శిక్షణకు 100 మంది, అడ్వాన్స్‌డ్ శిక్షణకు 10 మంది స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు హాజరయ్యారు. ఈ శిక్షణలో రాష్ట్ర స్థాయి అధికారులు పాల్గొని ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. పాఠశాలల్లో విద్యార్థులకు ఎటువంటి అంశాల్లో ఏ విధంగా శిక్షణ ఇవ్వాలి, నైతిక విలువలు, మానవతా విలువలు, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, సేవాభావం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పాపిరెడ్డి మదన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మౌలాలి, కళాశాల డైరెక్టర్ లక్ష్మి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర, ట్రెజరర్ మార్ల ఓబుల్‌రెడ్డి, ఎల్‌వోసీలు వెంకటేశ్వర్లు, శకుంతలమ్మ, శంకరమ్మ, ఏఎల్టీలు శివప్రసాద్, నాగరాజుగుప్తా, ప్రీ ఎల్‌టీ. నాగరాజ, ఆఫీసు అసిస్టెంట్ చినబాబు, రెండు జిల్లాల స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణకు హాజరైన స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు

అక్రమ నిర్మాణాల పనులు నిలిపివేత



అక్రమ కట్టడాల పనులు అడ్డుకుంటున్న వీఆర్వో రజని

సిద్దవటం, డిసెంబరు 8 (ఆంధ్ర జ్యోతి) : మండలంలోని మాధవరం గ్రామ సచివాలయం-2 పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో అక్ర మ కట్టడాల పనులను ఆదివారం రెవెన్యూ సిబ్బంది అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వీఆర్వో రజని మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో ఎటు వంటి కట్టడాలు కట్టకూడదని తెలి పారు. సెలవు దినాల్లో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా గృహ నిర్మాణం చేస్తున్నట్లు గ్రామస్థుల నుంచి ఫిర్యాదు రావడంతో అడ్డుకున్నామని, గృహ నిర్మాణానికి సం బంధిత పత్రాలు తీసుకుని మండల తహసీల్దారు కార్యాలయానికిరావాలని సంబం ధిత వ్యక్తులను ఆదేశించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ వెంకట సుబ్బయ్య, వెంకటపతి పాల్గొన్నారు.

8 మందికి కంటి ఆపరేషన్లు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న కంటి వైద్యుడు సురేశ్‌బాబు

రాయచోటిటౌన్, డిసెంబరు8 (ఆంధ్రజ్యోతి): పట్టణ పరిధిలోని చెన్నముక్కపల్లె లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం 8 మందికి ఆపరేషన్లు నిర్వహించారు. 25 మందికి పరీక్షలు నిర్వహించి అర్హులైన 8 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. గతంలో ఆరేషన్ చేయించుకున్న 35 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంటి ఆసుపత్రి చైర్మన్ వైవీ స్వరూపగుప్తా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్‌బాషా, ఏపీఐఐసీ మాజీ డైరెక్టర్ శ్రీనివాసులరెడ్డి, కంటి వైద్యుడు సురేశ్‌బాబు, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

గుంజనేటి అలుగుపై యువకుల సందడి



గుంజనేటి అలుగుపై ఈత కొడుతున్న యువకులు

పెనగలూరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : వెలగచర్ల సమీపంలోని గుంజనేటి అలుగుపై పారుతున్న నీటిలో యువకులు సందడి చేస్తున్నారు. చాలా కాలం తర్వాత గుంజనేటి అలుగుపై నీరు ప్రవహిస్తుండడంతో యువకులు, ఈత కొడుతూ సందడి చేస్తున్నారు. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు అలుగు వద్ద సందడి కనిపించింది.

ఓబులవారిపల్లె : శేషాచల అడవుల నుంచి వచ్చిన నీరు బాలిరెడ్డిపల్లె గ్రామ పరిధిలోని గుండాచల ఏటికి చేరడంతో గ్రామాల్లో సందడిగా ఉంది. ఆదివారం కావడంతో గ్రామ ప్రజలు ఏటి కాలువల్లో ఈత కొడుతూ సరదాగా గడిపారు.

పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి



సమావేశంలో ప్రసంగిస్తున్న అన్నమయ్య జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షుడు రామకృష్ణ

రాజంపేట, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో పరిశ్రమల ఏ ర్పాటుకు ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు తుమ్మల రామకృష్ణ, ఎం.సాంబశివ సూచించారు. ఆదివారం రాజంపేట పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వ హించిన కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు గడుస్తున్నా అభివృద్ధిపై దృష్టి సారించడం లేదన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించలేదన్నారు. అన్నమయ్య పేరిట కొత్త జిల్లా ఏర్పాటు చేసినా ఇంతవరకు ఇఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదన్నారు. ఓ చిన్నపాటి పరిశ్రమను ఏర్పాటు చేయలేదన్నారు. సమస్యల సాధనకు అందరం కలిసికట్టుగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీపీఐ సహాయక కార్యదర్శి మహేష్, సురేష్, గంగాదర్, సికిందర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేయాలి

రామాపురం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): వర్షాల కారణంగా జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న మట్టి కోసుకుపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని మండలంలోని కసిరెడ్డిగారిపల్లె పంచాయతీ కడవకూటివాండ్లపల్లెకు చెందిన టీడీపీ నాయకులు కొరివి ధనుంజయ, గంజికుంట నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గ్రామం నుంచి జాతీయ రహదారిపైకి టూవీలర్లపై వెళ్లడం కష్టంగా ఉందని తెలిపారు. ఇక ఆ మార్గంలోని కల్వర్టుకు ఇరువైపులా కోసుకుపోవడంతో గుంతలు పడ్డాయని తెలిపారు. వెంటనే రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయడంతోపాటు, కల్వర్టు పక్కన ఉన్న గుంతలు పూడ్చాలని వారు కోరారు.

తిరుమలకు మూడో మార్గం ఏర్పాటు చేయాలి

- రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి



రైల్వేకోడూరు మీదుగా తిరుమల కు పాదయాత్ర చేస్తున్న అమర్‌నాథ్‌రెడ్డి

రైల్వేకోడూరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): తిరుమల వెళ్లేందుకు మూడో మార్గం ఏర్పాటు చేయాలని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన చేపట్టిన తిరుమల పాదయాత్ర ఆదివారం రైల్వేకోడూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలకు మరో మార్గం ఏర్పాటు చేస్తే ఉమ్మడి కడప జిల్లాతో పాటు హైదరాబాద్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల భక్తులకు అనుకూలంగా ఉంటుందన్నారు. ఇందుకోసం గత వైసీపీ ప్రభుత్వంలో ప్రణాళికలు తయారు చేసినట్లు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు వైసీపీ నాయకులు చెన్నంశెట్టి రమేష్‌బాబు, మందల నాగేంద్ర, నంద బాల తదితరులు పాల్గొన్నారు.

డీలర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

సుండుపల్లె, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): సుండుపల్లె మండలంలో చౌక దుకాణాలకు శాశ్వత డీలర్ల నియామకానికి ప్రభుత్వం ప్రకటన విడుల చేసిందని ఆసక్తి గల వారు దరఖాస్తులు చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ రెడ్డెన్న ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. మండలంలోని మడితాటివాండ్లపల్లె (బీసీ-సీ మహిళ), గుంతరాచపల్లి (ఎస్సీ), పెద్దబలిజపల్లె(బీసీ-డీ మహిళ), సిద్దారెడ్డిగారిపల్లె (ఈడబ్ల్యూఎస్), వానరాచపల్లి (ఎస్సీ), గుటకిందరాచపల్లి(ఓసీ), జంగంపల్లి (ఎస్టీ), రాయవరం (ఓసీ), నందానాయక్ బిడికి (ఓసీ), దిన్నెల(బీసీ-డీ), కుర్వపల్లి (ఓసీ-ఏ మహిళ), కోనంకివాండ్లపల్లె (ఓసీ), ఆనందనగర్(ఓసీ) చౌక దుకాణాలు ఖాళీగా ఉన్నాయని, 18 ఏళ్ల నుంచి 40 ఏళ్ల లోపు వయసు, ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 15వ తేదీలోగా తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలన్నారు.

ఎన్నికల్లో బూత్ లెవెల్ కమిటీలే కీలకం



మాట్లాడుతున్న రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి రమేశ్‌నాయుడు

వీరబల్లి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో గ్రామ స్థాయిలోని బూత్ లెవెల్ కమిటీలే కీలకమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేశ్ నాయుడు అన్నారు. వీరబల్లిలోని ఈడిగపల్లెలో ఆదివారం నిర్వహించిన బూత్ లెవెల్ కమిటీ ఎన్నికలను ఆయన పరిశీలించారు. బూత్ లెవెల్ కమిటీ అధ్యక్షుడుగా వీరబల్లి నరేంద్రగౌడ్, సభ్యులుగా లక్ష్మీకర్ రెడ్డి, తిమ్మయ్య, నరసింహులు, మహేశ్, లోకనాథం, నాగప్రసాద్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగోతు రమేశ్‌నాయుడు మాట్లాడుతూ ఎన్నికల్లో బూత్ కమిటీలు ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. ప్రధాన మంత్రి మోదీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. మహారాష్ట్రంలో ఘన విజయం సాధించి విజయకేతనం ఎగురవేశారన్నారు. గ్రామంలో సాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు నరేంద్రగౌడ్, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

హసనాపురం గ్రామానికి బస్సు నడపాలి

రామాపురం, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): మంత్రి మండిపల్లి ఆదేశాలతో రాయచోటి నుంచి హసనాపురం వరకు ఏర్పాటు చేసిన బస్సు సర్వీసును రెండో రోజే రద్దు చేశారని, వెంటనే ఈ సర్వీసును కొనసాగించాలని జనసేన నాయకుడు పప్పిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రామాపురం మండలంలోని మసనాపురం గ్రామంతోపాటు మరో ఐదు గ్రామాల ప్రజలు బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే బస్సు సర్వీసు ఏర్పాటుకు ఆయన ఆదేశాలు జారీ చేశారన్నారు. శనివారం ప్రారంభమైన ఈ సర్వీసును ఆదివారమే రద్దు చేశారన్నారు. ఈ విషయం ఆర్టీసీ ఆర్ ఎంకు ఫోన్ ద్వారా తెలియజేశానని తెలిపారు. ఎందుకు రద్దు చేశారన్న ప్రశ్నకు రాయచోటి డీఎం సమాధానం చెప్పలేదన్నారు. బస్సు సర్వీసును నడపకపోతే విద్యార్థులు, ప్రజలు, ఇబ్బందులు పడతారన్నారు. వెంటనే బస్సు సర్వీస్ నడపాలని లేనిపక్షంలో ధర్నా చేస్తామని హెచ్చరించారు.

'హైందవ శంఖారావం'ను విజయవంతం చేయండి

సంబేపల్లె, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో 2025 జనవరి 5వ తేదీన విజయవాడలో నిర్వహించనున్న హైందవ శంఖారావం సభను విజయవంతం చేయాలని కనకంటి రెడ్డెప్ప పిలుపునిచ్చారు. ఆదివారం సంబేపల్లె మండలం నారాయణరెడ్డిపల్లె గ్రామం మంచాలమ్మ దేవాలయంలో హిందూ సమ్మేళనం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, గ్రామాలు, పట్టణాల్లో హిందూ సమ్మేళనం సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దుద్యాల, నారాయణరెడ్డిపల్లె, గురిగింజకుంట, గున్నికుంట్ల గ్రామ పంచాయతీలకు చెందిన హిందువులు హాజరయ్యారు.

'ఎస్ఎఫ్ఐ మహాసభకు తరలిరండి'

చిట్వేలి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఎస్ఎఫ్ఐ మహాసభను జయప్రదం చేయాలని ఆ సంస్థ మండల అధ్యక్ష, కార్యదర్శులు లతీఫ్, దివిస్ కోరారు. ఆదివారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో అన్నమయ్య జిల్లా మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 55 ఏళ్ల తర్వాత ఈనెల 21, 22 తేదీల్లో మదనపల్లెలో ఎస్ఎఫ్ఐ అన్నమయ్య జిల్లా మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆదర్శ్ రూపా, మల్లిక, సంజన, రూపేష్, సంతోష్, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల అందజేత

నందలూరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : దాతృత్వానికి ప్రతీక రతన్‌టాటా అని విశ్రాంత రైల్వే మెడికల్ ఆఫీసర్ బచ్చు జయభాస్కర్‌రావు తెలిపారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నాగిరెడ్డిపల్లె గ్రంథాలయానికి సక్సెస్ ప్రిన్సిపుల్స్ ఆఫ్ రతన్‌టాటా అమ్మ డైరీలో కొన్ని పేజీలు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కుర్రా మణియాదవ్, మోడ పోతుల రాము, కొత్తపల్లె రాజాచారి, జంగంశెట్టి హరి, గుండు సురేష్, తీగలకుంట వెంకటేశ్‌లు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోండి

సిద్దవటం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఇంటి పన్ను రసీదుల్లో పేర్లు మారుస్తూ అవకతవకలకు పాల్పడుతున్న మాధవరం-1 గ్రామ పంచాయతీ సెక్రటరి లక్ష్మీనరసయ్యపై చర్యలు తీసుకోవాలని టీడీపీ నేత రాజారాం డిమాండ్ చేశారు. ఈ మేరకు నవంబరు 25న ఆన్‌లైన్ స్పందనలో ఆయన ఫిర్యాదు చేయడంతో డిసెంబరు 5న డీఎల్పీవో విజయభాస్కర్ విచారణ చేసి, సంబంధిత రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంపై రాజారాం మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి తప్పులు చేశారని రుజువు కావడంతోనే డీఎల్పీవో రికార్డులు స్వాధీనం చేసుకున్నారని, వెంటనే విచారణ వివరాలు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్



రౌడీషీటర్‌లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ టి.బాబు

ఒంటిమిట్ట, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని రౌడీషీటర్లకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు సీఐ టి. బాబు ఆదివారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో నేరస్థుల జాబి తాను పరిశీలించి సిద్దవటం, ఒంటిమిట్ట ప్రాంతాల్లోని పాత నేరస్థులను కౌన్సిలింగ్ ఇచ్చినట్లు సీఐ తెలిపారు. సర్కిల్ పరిధిలో జూదం, మట్కా వంటి అసాంఘిక కార్యక్రమాలపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఆకతాయిలపై నిరంతరంగా నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో ఎస్ఐ శివప్రసాద్, పోలీసు సిబ్బంది

దివ్యాంగులను అన్ని విధాలుగా ఆదుకోవాలి

రాయచోటిటౌన్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): దివ్యాంగులను అన్ని రకాలుగా ఆదుకోవాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగిమళ్ల రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఆయన రాయచోటి పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాయచోటి పట్టణంలోని మాసాపేట మార్కెట్ యార్డులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ది వ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దివ్యాంగుల సమస్యలను పరిష్కరించడంతో పాటు, ప్రత్యే కంగా దివ్యాంగుల కాలనీ ఏర్పాటు చేయించాలని ప్రభుత్వాన్ని కోరారు. పర్సంటేజ్‌తో సంబంధం లేకుండా సర్టిఫికెట్స్ ఉన్న ప్రతి ఒక్కరికీ ఆర్టీసీ బస్సు పాసులు ఇప్పించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసేందుకు వెళ్లే దివ్యాంగుల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలో దివ్యాంగుల వసతి గృహం ఏర్పాటు చేయించాలన్నారు. దివ్యాంగులకు ట్రై సైకిళ్లకు బదులు బ్యాటరీ సైకిల్స్ ఇవ్వాలని, అర్హత కలిగిన వారికి స్కూటర్లు కూడా ఇవ్వాలని, దివ్యాంగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. దివ్యాంగుల సమస్యలపై ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారిని అన్ని విధాలా ఆదుకునేలా చూస్తానని మంత్రి మండిపల్లి హామీ ఇచ్చినట్లు ఆయన తెలియజేశారు.

ఉప్పరపల్లెలో పారిశుధ్య పనులు

సిద్దవటం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఉప్పరపల్లెలో ఆదివారం పారిశుధ్య పనులు నిర్వహించారు. హాస్టల్ వీధి, రామస్వామి గుడి, పాత సచివాలయం తదితర ప్రాంతాల్లో పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలను తొలగించారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు పనులు కొనసాగిస్తామని, అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లిస్తామని తెలిపారు. సర్పంచ్ బాలాజీ పర్యవేక్షించారు.

అధ్యాపక జిల్లా సంఘం ఎన్నిక ఏకగ్రీవం


నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు

కలికిరి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ డిగ్రీ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల జిల్లా సంఘం (జీసీటీఏ) ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఆదివారం స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ ఆవరణలో జీసీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మలిగి రాఘవ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జి. వెంకట కృష్ణయ్య పర్యవేక్షణలో ఎన్నికలు జరిగాయి. అన్నమయ్య జిల్లా పరిధి బీటీ కళాశాల (మదనపల్లె), ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (మదనపల్లె), ఎస్వీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (వాయల్పాడు), సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పీలేరు), ఎస్‌డబ్ల్యు మహిళా రెసిడెన్షియల్ కళాశాల (కలకిరి), కోడూరు, రాజంపేట, రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, రాయచోటి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలల ఆఫీస్ బేరర్లు, ప్రాథమిక సభ్యులు ఈ ఎన్నికల్లో పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షురాలిగా జె.మోహనల్లి (జీడీసీ ఉమెన్స్, మదనపల్లె), కార్యదర్శిగా డాక్టర్ కె.శ్రీనివాసులు రెడ్డి (ఎస్‌జీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పీలేరు), మహిళా కార్యదర్శిగా డాక్టర్ ఎస్.గులాబ్‌జాన్ (మహిళా రెసిడెన్షియల్ కళాశాల, కలికిరి), కోశాధికారిగా బి.కిరణ్‌కుమార్ (ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాయచోటి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా నూతన కార్యవర్గానికి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ డి.శ్రీనివాసులు ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించారు.

గుంజననదిలో శవం లభ్యం

కన్నెగుంట గిరిజన కాలనీ వాసిగా గుర్తింపు


పీరయ్య శవాన్ని వెలికితీస్తున్న బంధువులు

రైల్వేకోడూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): గుంజననదిలో ఆదివారం ఓ శవం లభ్యమైంది. విచారిస్తే కన్నెగుంట గిరిజన కాలనీ వాసి తుపాకుల పీరయ్య (70)గా గుర్తించారు. వివరాలిలా ఉన్నాయి.... ఈ నెల 6న రెడ్డివారిపల్లె సమీపంలోని ఓ రైతు మామిడి తోటలో కాపలా ఉంటున్న తన కుమార్తెను చూసేందుకు పీరయ్య గుర్రపాళెం గిరిజన కాలనీ మీదుగా వెళ్లాలని రైల్వేకోడూరుకు వచ్చారు. పట్టణంలోని వెంకయ్యస్వామి ఆలయం సమీప నదిని దాటుకుని గుర్రప్పపాళెం గిరిజన కాలనీకి వెళ్లాల్సి ఉంటుంది. నది ప్రవాహంలో ఉందని తెలియక దిగేశాడు. దీంతో ప్రవాహంలో కొట్టుకుపోయాడు. అప్పటి నుంచి కనిపించని పీరయ్యను బంధువులు వెతుకుతుండగా చిట్వేలి రూటులో ఉన్న గుంజననదిలో శవమై తేలాడు. సమాచారం తెలుసుకున్న బంధువులు రైల్వేకోడూరు చేరుకుని శవాన్ని కన్నెగుంట గిరిజన కాలనీకి తరలించారు. పోలీసులు విచారిస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు



రాజంపేట టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): గొల్లపల్లెలో నిర్మలాదేవి(48) అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు మన్నూరు ఇన్‌చార్జి సీఐ ఎల్లమరాజు తెలిపారు. తాళ్లపాక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు నాగేశ్వరనాయక్ భార్య నిర్మలాదేవి శనివారం ఉదయం మరణించింది. అయితే గుట్టుచప్పుడు కాకుండా అంత్యక్రియలు చేయడానికి ఓ వాహనాన్ని ఏర్పాటు చేయడంతో స్థానికులకు విషయం తెలిసింది. దీంతో కొందరు పోలీసులు, మీడియాకు ఫిర్యాదు చేశారు. ప్రధానంగా భర్తపైనే అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేయడంతో మీడియా ప్రతినిధులు అక్కడికి వెళ్లి ఈ సంఘటనను ఫొటోలు తీస్తుండగా మీడియా ప్రతినిధులపై ఉపాధ్యాయుడు బంధువులు దాడి చేయడానికి ప్రయత్నించారు. సెల్‌ఫోన్లను లాక్కుని కిందపడేసి పగులగొట్టడానికి ప్రయత్నించారు. ఎస్ఐ లక్ష్మీప్రసాద్‌రెడ్డి అక్కడికి చేరుకుని వివరాలు అడుగుతుండగా ఎస్ఐపై కూడా టీచర్ బంధువులు వాగ్వాదానికి దిగారు. వెంటనే సీఐ ఎల్లమరాజు జోక్యం చేసుకుని విషయాన్ని డీఎస్పీకి తెలిపి ఈ మృతిపై అనుమానాస్పద స్థితిలో కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతురాలి భర్త నాగేశ్వరనాయక్‌పై గతంలో అనేక ఆరోపణలు ఉండడం గమనార్హం. ఈయన అనేక పాఠశాలల్లో పనిచేస్తుండగా విద్యార్థినులను వేధింపులకు గురి చేశారన్న అభియోగంపై పోలీసుస్టేషన్లలో కూడా ఫిర్యాదులు ఉన్నాయి. ఈ విషయమై సీఐను వివరణ కోరగా ఈ మృతిపై ఉన్నతాధికారులకు తెలిపి పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టును బట్టి నిందితులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వ అలసత్వం

● కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ తులసిరెడ్డి

ప్రొద్దుటూరు టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి విమర్శించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద విలేకరులతో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చేది గోరంత, లాక్కునేది కొండంతగా పాలన సాగుతోందని విమర్శించారు. ఉచితగ్యాస్ పథకం ద్వారా ఏడాదికి రూ.2,624 కోట్లు ఖర్చు కాగా కరెంటు సర్దుబాటు చార్జీలపేరుతో రూ.15,485 కోట్లను ప్రజల నుంచి ప్రభుత్వం దోచుకుంటోందని విమర్శించారు. ఊరూరా బెల్టుషాపులు ఉన్నా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఉచిత ఇసుక విధానం ప్రజలకు భారంగా మారిందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆడవాళ్లకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పీఎండీ నజీర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

లారీ, బైక్ ఢీ - వ్యక్తికి గాయాలు

సిద్దవటం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): లారీ, బైక్ ఢీకొనడంతో వ్యక్తికి గాయాలయ్యాయి. వివరాల్లోకెళితే.... కడప - చెన్నై జాతీయ రహదారిపై బొగ్గిడివారిపల్లె వాసి సురేష్‌కుమార్‌రెడ్డి బైక్‌పై వెళుతున్నాడు. ఇంతలో పూణె నుంచి చెన్నైకి వెళుతున్న లారీ ఢీకొంది. ప్రమాదంలో తలకు బలమైన గాయాలు తగలగడంతో 108లో వైద్య పరీక్షలకు కడప రిమ్స్‌కు స్థానికులు తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు విచారిస్తున్నారు.


భగవద్గీతను పఠించాలి

భక్తి వికాసస్వామి మహరాజ్



ప్రొద్దుటూరు టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రశాంత జీవనానికి ప్రతి ఒక్కరూ భగవద్గీతను పఠించాలని శ్రీమద్ భక్తివికాసస్వామి పేర్కొన్నారు. ఆదివారం ఇస్కాన్ మందిరంలో భగవద్గీతపై ఆయన ప్రవచనాలు వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవద్గీతను చదవడం వలన లాభం, మంచి నడవడిక అలవడుతాయన్నారు. కాగా సోమవారం ఉదయం 8 గంటలకు ఇస్కాన్, సాయంత్రం 6 గంటలలకు బొల్లవరం ఆంజనేయస్వామి విగ్రహం వద్ద స్వామివారి ప్రచనాలు ఉంటాయని, ఇస్కాన్ నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో దీక్షా గురువు శ్రీదండి సన్యాని భక్తి వికాస స్వామి శిక్ష గురువు శ్రీమద్ మదిరేసుదాసు, భక్తులు పాల్గొన్నారు.

వేదపారాయణం... లోక కల్యాణం



● వేద విద్యను బోధిస్తున్న శైవాగమ వేద పాఠశాల

● ప్రముఖ ఆలయాల్లో అర్చకులుగా రాణిస్తున్న విద్యార్థులు

ప్రొద్దుటూరు టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు వేదాలు తోడ్పడతాయి. సంస్కృతీ సంప్రదాయాలను కాపాడే వేదాలన్నా, అర్చకులన్నా ప్రజల్లో ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. కేవలం పూజలు నిర్వహించడం అర్చకుల విధి. స్వామివారికి అర్చనలు, అభిషేకం, కల్యాణం వంటి పూజా కార్యక్రమాల నిర్వహణ గురించి వేదాలు బోధిస్తాయి. వేదాలు అభ్యసించిన అర్చకులు పూజలు నిర్వహించగలరు. వేద విద్యను నేర్పించడానికి అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆదిశైవాగమ వేద పాఠశాలలు నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలలో శివునికి అర్చనలు మొదలు విగ్రహ ప్రతిష్ఠ వరకు అన్ని రకాల కైంకర్యాల గురించి విద్యార్థులకు నేర్పిస్తారు. రాష్ట్రంలో శైవాగమంలో వేద విద్యను అందిస్తున్న ఏకైక పాఠశాల. 1982లో ప్రారంభమైన వేద పాఠశాల నిధుల కొరతతో రెండుసార్లు మూతపడింది. 1997 నుంచి నిరాటంకంగా కొనసాగుతోంది. రాయలసీమ జిల్లాలు సహా తెలంగాణ విద్యార్థులు ఇక్కడ వేద విద్యను చదువుతున్నారు. ప్రస్తుతం వేద పాఠశాలలో 24 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఆలయం వద్ద వేద పాఠశాల విద్యార్థులకోసం ప్రత్యేక భవనం నిర్మించారు.


విద్యార్థులకు వేద విద్యను బోధిస్తున్న దృశ్యం

ఆరేళ్ల విద్యాబోధన

శైవాగమ వేద పాఠశాలలో ఆరేళ్లు వేద విద్యను బోధిస్తారు. 5వ తరగతి చదివి 12 నుంచి 18 ఏళ్లలోపు వారు వేద విద్యకు అర్హులు. వీరికి ప్రవేశ, వర, ప్రవర విభాగాలుగా విభజించి బోధన కొనసాగిస్తారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులైతేనే పైతరగతులకు పంపుతారు. విద్యార్థులకు వేద విద్య, భోజన వసతిని ఉచితంగా అందజేశారు. విద్యార్థులకు అవసరమైన నిత్యావసర వస్తువులను నెలకొకసారి ఉచితంగా ఇస్తారు. దేవదాయ శాఖ సీఎన్‌జీ నిధులు, అగస్త్యేశ్వరస్వామి ఆలయం నిధులతో వేద పాఠశాల కొనసాగుతోంది. సీఎంజీ నిధులు రాకపోవడంతో ఆలయ నిధుల ద్వారా వేద పాఠశాల అవసరాలు తీరుస్తున్నారు అధికారులు.

విద్యార్థుల దినచర్య

ఉదయం 5 గంటల నుంచి ప్రారంభం అవుతుంది. యోగా చేసి స్నానపానాదులు ముగిసిన తర్వాత శివునికి సుప్రభాత సేవ నిర్వహిస్తారు. 7.30 గంటలకు సంధ్యావందనం నిర్వహించి గంట పాటు స్టడీ అవర్స్ నిర్వహిస్తారు. అల్పాహారం తీసుకున్న తర్వాత 9 నుంచి 12 గంటల వరకు విద్యాబోధన కొనసాగుతుంది. 12.30 గంటలకు సంధ్యావందనం, భోజనం ఉంటుంది. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు తరగతులు కొనసాగుతాయి. సాయంత్రం 6 గంటలకు సంధ్యావందనం చేసి 6.30 నుంచి 8 గంటల వరకు స్టడీ కొనసాగుతుంది. 8.30 గంటలకు భోజనం తిని నిద్రకు ఉపక్రమిస్తారు.

వేద విద్య అభ్యసించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇస్తారు. దీంతో విద్యార్థులు ఎక్కడైనా అర్చకత్వం చేసుకునే అవకాశం ఉంటుంది. ఇక్కడ వేద విద్య అభ్యసించిన వారు రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో అర్చకులుగా విధులు నిర్వహిస్తున్నారు. కర్ణాటక సహా ఇతర రాష్ట్రాల్లోని పెద్ద పెద్ద ఆలయాల్లో అర్చకులుగా పనిచేస్తున్నారు.

సీఎన్‌జీ నిధులు మంజూరు చేయాలి



వేద పాఠశాల నిర్వహణకు నెలకు రూ.90 వేలు ఖర్చు అవుతోంది. దేవదాయశాఖ నుంచి రూ.40 లక్షల సీఎన్‌జీ నిధులు రావాల్సి ఉంది. అధికారులకు లేఖ రాసినా స్పందించడంలేదు. ఆ నిధులు కేటాయిస్తే విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పించవచ్చు.

కొత్తమిద్దె రఘురామిరెడ్డి, శివాలయం చైర్మన్

వేద విద్యను కాపాడుకోవాలి



విలువైన వేద విద్యను అంతరించిపోకుండా కాపాడుకోవాలి. సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు వేద విద్య దోహదపడుతుంది. మానవునికి మాధవుడికి అనుసంధాన కర్తగా వ్యవహరించడమే అర్చకుల విధి. వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడాలి.

వి.వెంకటేష్‌శర్మ, గురువు

అర్చకునిగా రాణిస్తా



అర్చకత్వంపై ఆసక్తితో వేద పాఠశాలలో చేరా. శిక్షణ పూర్తి చేసుకుని అర్చకత్వంలో రాణిస్తా. అర్చకత్వం, పూజలు, విధి విధానాల గురించి ఇక్కడ నేర్పిస్తున్నారు. పూర్తిగా నేర్చుకుని వేదాలను ఇతరులకు బోధిస్తూ నేర్చుకుంటే కలిగే ఫలితాలను వివరించి వారిలో చైతన్య తెస్తాను.

రాకేష్‌శర్మ, విద్యార్థి

విద్యావ్యవస్థను వైసీపీ సర్వనాశనం చేసింది

టీడీపీ అభివృద్ధి చేస్తుంటే వైసీపీ బురద చల్లే ప్రయత్నం

టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి


విలేకరులతో మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యావ్యవస్థను వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివారెడ్డి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే వైసీపీ బురద చల్లే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. ఆదివారం శ్రీనివాసరెడ్డి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని పరిస్థితులు టీడీపీ ప్రభుత్వం గాడినపెడుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు శాంతిభద్రతలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. రాష్ట్రానికి గూగుల్, ఆపిల్‌లాంటి ఎన్నో సంస్థలు తీసుకువస్తున్నట్లు తెలిపారు. టీడీపీ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే వైసీపీ నేతలు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పేరెంట్స్ విద్యార్థుల సమావేశం ఒకపండుగ వాతావరణంలో జరిగిందన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా నాశనం చేసిందని ఆరోపించారు. నాడు నేడు పేరుతో వైసీపీ నేతలు అవినీతికి పాల్పడ్డారని తెలిపారు. అంజద్‌బాషా పరిస్థితి ప్రజలందరికీ తెలుసునన్నారు. అయితే ఎన్నికల సమయంలో అంజద్‌బాషాను చూసి కాదు నన్ను చూసి ఓట్లు వేయాలని జగన్ ప్రకటన అంజాద్ పరిస్థితి తెలుస్తుందన్నారు. కడపలో తాగునీటిసమస్య ఉండో, లేదో మాతో వస్తే మేం నిరూపిస్తామన్నారు. అంజద్‌బాషా చేసిన అవినీతి అక్రమాలు అన్నీ ఇన్నీ కావని ఆరోపించారు. ప్రతి కాంట్రాక్టులోనూ 8 శాతం కమీషన్లు తీసుకున్నారని సొంత పార్టీ కార్పొరేటర్లే లబోదిబో మంటున్న విషయం గుర్తు చేశారు. మినిస్టరు కాలనీలో ఎంతమంది మోసపోయారో చెప్పాలని ప్రశ్నించారు. గతంలో అంజాద్‌బాషా మాట్లాడిన మాటలకు నేనుకాక ఇంకెవరున్నా అంజద్‌బాషా, అతని తమ్ముడు అహ్మద్ బాషాను దున్నపోతు మీద ఊరేగిస్తారని మండిపడ్డారు. ప్రజా సమస్యలు మాట్లాడడానికి మా ప్రభుత్వం గళం విప్పుతుందని స్పష్టం చేశారు. మాజీ ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా ఆరోపనలు చేసే ముందు వళ్లు దగ్గర పెట్టుకోవాలని మా కార్యకర్తలు సహనం కోల్పోతే తాను ఏమీ చేయలేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

రాయచోటిటౌన్, డిసెంబరు8(ఆంధ్రజ్యోతి): స్థానిక రాయుడుకాలనీ వాసి, వివాహిత ఇంద్రజ (30) శనివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసు కథనం మేరకు వివరాల్లోకి వెళితే... గాలివీడు రోడ్డులో నివాసం ఉంటున్న వెంకట్రమణ కుమార్తె ఇంద్రజను 15 ఏళ్ల కిందట కడప జిల్లా చెన్నూరులో వివాహం చేశారు. భార్యాభర్తలకు మనస్పర్థలు వచ్చి రెండేళ్లగా ఇంద్రజ ఇద్దరు కుమారులతో కలిసి రాయచోటిలోని రాయుడుకాలనీలో ఉంటోంది. ఈమె తండ్రి రెండేళ్ల కిందటే మృతి చెందాడు. ఈమె తల్లి ప్రస్తుతం గల్ఫ్ దేశమైన కువైత్‌లో ఉంది. ఈ క్రమంలో శనివారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ నరసింహారెడ్డి, సిబ్బంది సంఘటనపై విచారించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రాయచోటి ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

వ్యక్తి అదృశ్యం- కేసు నమోదు


విజయకుమార్ ఫైల్ ఫొటో

కడప(క్రైం)డిసెంబరు8(ఆంధ్రజ్యోతి): స్థానిక ఆశోక్ నగర్ వాసి నల్లబల్లి విజయకుమార్ అదృశ్యమైనట్లు చిన్నచౌకు ఎస్ఐ రాజరాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఆశోక్ నగర్‌కు చెందిన విజయకుమార్ కేబుల్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. ఈనెల 7వతేదీ రాత్రి ఇంటిముందు బైకు సెల్ ఫోన్‌లు పెట్టి వెళ్లి పోయాడు. భార్య జగదీశ్వరి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపా రు. ఆచూకీ తెలిసిన వారు 9121100520. 9121100521. 9121100522 సమాచారం ఇవ్వాలని కోరారు.

రచయిత ప్రభాకర్‌కు కామధేను జాతీయ పురస్కారం


న్యాయమూర్తి సూరేపల్లి నుంచి పురస్కారం అందుకుంటున్న రచయిత ప్రభాకర్

ప్రొద్దుటూరు టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): రచయిత డాక్టర్ ప్రభాకర్ కామధేను జాతీయ పురస్కారాన్ని ఆదివారం అందుకున్నారు. హైదరాబాదు టూరిజం ప్లాజాలో జరిగిన కార్యక్రమంలో విశ్వగురువు వరల్డ్ రికార్డ్స్ ఈ పురస్కారాన్ని ప్రదానం చేసింది. 35 విభాగాల్లోగాను రచనా విభాగంలో డాక్టర్ ప్రభాకర్‌కు తెలంగాణ న్యాయమూర్తి సూరేపల్లి నంద విశ్వగురువు వరల్డ్ రికార్డ్స్ సీఈఓ సత్యవోలు రాంబాబు అందజేశారు కార్యక్రమంలో సినీ సంగీత దర్శకురాలు శ్రీలేఖ, ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సారంగపాణి, పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం

అడ్డుకున్న రెవెన్యూ సిబ్బంది ● వెనక్కు పంపిన వాహనాలు


పాములూరు గుట్ట వద్ద చదునుచేసిన ప్రభుత్వ భూమి

వేంపల్లె, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): పాములూరు గుట్టలో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తుండగా రెవెన్యూ సిబ్బంది అడ్డుకున్నారు. వేంపల్లె వాసి టీడీపీ జిల్లా మాజీ కార్యదర్శి ఎద్దుల శేషారెడ్డి ఎక్స్‌కవేటర్‌ను తీసుకెళ్లి భూమిని చదును చేస్తున్నాడు. విషయం తెలుసుకున్న రెవెన్యూ సిబ్బంది పనులు నిలిపివేయించి ఎక్స్‌కవేటర్‌ను పంపించారు. సుమారు రూ.40లక్షల విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటుండగా అధికారులు ఆదివారం నిలిపిన ఘటన చోటుచేసుకుంది. అధికారులు, స్థానికుల సమాచారం మేరకు వివరాల్లోకెళితే...

వేంపల్లె సమీపంలోని పాములూరు గుట్ట కొండల మధ్యలో భూమిని ఆదివారం టీడీపీ నేత శేషారెడ్డి చదునుచేస్తుండగా తహసీల్దార్ హరినాథ్‌రెడ్డి దృష్టికి వెళ్లింది. ఆయన ఆదేశాల ప్రకారం వీఆర్వో నాగేంద్ర పరిశీలించి సుమారు 5 నుంచి 8 ఎకరాల ప్రభుత్వ భూమిని చదునుచేసినట్లు గుర్తించారు. పనులు చేస్తున్న ఎక్స్‌కవేటర్‌ను అడ్డుకున్నారు. పట్టా ఉన్నాయని చెబితే చూపాలని కోరగా ఎలాంటి పత్రాలు లేకపోవడంతో ఎక్స్‌కవేటర్‌ను, ఇతర వాహనాలను అక్కడి నుంచి పంపించారు. దీంతో అక్కడ సుమారు రూ.40లక్షల విలువైన 5 నుంచి 8 ఎకరాలు కబ్జాకు గురికాకుండా అధికారులు నిలువరించారు.

పట్టా కోసం దరఖాస్తు చేసుకున్నాం

పాములూరు గుట్ట వద్ద 513 సర్వేనెంబర్‌లోని భూమి పట్టాలివ్వాలని కుటుంబ సభ్యులతో కలిసి దరఖాస్తు చేసుకున్నామని టీడీపీ నేత శేషారెడ్డి తెలిపారు. కొన్నేళ్లుగా ఆ భూమి తమ అధీనంలో సాగుచేసుకుంటున్నామని గతంలో పట్టా కోసం దరఖాస్తు చేసుకోగా కాంగ్రెస్, వైసీపీ ప్రభుత్వాలు తమ ఫైల్‌ను పక్కనపెట్టాయన్నారు. ప్రస్తుతం కలెక్టర్‌కు పట్టా కోసం దరఖాస్తు చేసుకున్నాం, పట్టా ఇప్పించాలని అధికారులను కోరాము.

ఈ విషయంపై తహసీల్దార్ హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో చదునుచేస్తున్నట్లు ఫిర్యాదు అందడంతో వెంటనే పనులు నిలిపివేయించామన్నారు. అసైన్‌మెంట్ కమిటీ ద్వారా నిబంధనల మేరకు పట్టా పొంది ఉంటే రికార్డులు తీసుకురావాలని సూచించామమన్నారు. రికార్డులు లేకుండా ప్రభుత్వ భూముల్లో పనులు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

ఉచితం పేరుతో దళారుల దోపిడీ


ట్రాక్టర్లను తనిఖీ చేస్తున్న పోలీసులు

ఒంటిమిట్ట, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఉచిత ఇసుక రవాణా ముసుగులో దళారులు ఇసుక అక్రమ రవాణాను పెద్దఎత్తున కొనసాగిస్తున్నారు. గొల్లపల్లెలో పెన్నానది నుంచి ఇసుకను ఉచితంగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ఇసుక రీచ్‌ను ఏర్పాటు చేసింది. అదే అదునుగా దళారులు రాత్రీ పగలు తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా చేపడుతున్నారు. క్వారీ వద్ద సచివాలయం సిబ్బంది ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పనిచేస్తున్నారు. ఇసుకను తీసుకెళ్లేందుకు ప్రభుత్వానికి రూ.136 లోడింగ్ చార్జి చెల్లించి సచివాలయంలో పేర్లు నమోదు చేసుకుని తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. వీరితో పాటు గొల్లపల్లె పంచాయతీ ప్రజలకు ఉచితంగా ఇసుక రవాణా సరఫరా చేస్తారని, గొల్లపల్లె పంచాయతీ గ్రామస్థులు సచివాలయంలో తమ అవసరాల కోసం నమోదు చేసుకుని రసీదు పొందాలని అధికారులు తెలిపారు. వీటన్నింటినీ తుంగలో తొక్కి, చుట్టుపక్కల మండలాల నుంచి కొందరు ట్రాక్టర్లు యజమానులు ఎలాంటి రసీదు లేకుండానే నేరుగా ఇసుకను పెద్దఎత్తున అక్రమ రవాణా చేపడుతున్నారు. నేరుగా నదిలోకి ట్రాక్టర్లను వెళ్లకుండా నదికి కిలోమీటరు దూరంలో డంపింగ్ కేంద్రంలో ఇసుకను డంపింగ్ చేసి అక్కడి నుంచి ప్రజలకు పంపిణీ చేసేందుకు అధికారులు సన్నాహాలు చేపట్టారు. నదిలోకి ఎటువంటి ట్రాక్టర్లు వెళ్లకుండా పోలీసు పహారా ఏర్పాటు చేసి అనుమతి ఉన్న వాహనాలను మాత్రమే అనుమతిస్తున్నారు. ఉచిత ఇసుక ముసుగులో అక్రమ వ్యాపారం చేపట్టడం మండలంలో ఇసు క అక్రమ రవాణాపై విమర్శలు నెలకొన్నాయి.

డంపింగ్ కేంద్రంలో దొరకని ఇసుక

గొల్లపల్లె ఇసుక కేంద్రంలో ఇసుకను డంపింగ్ చేప ట్టి అక్కడి నుంచి వాహనాలకు లోడింగ్ ప్రక్రియను అధికారులు చేపట్టారు. కానీ 10 రోజులుగా డంపింగ్ కేంద్రంలో ఇసుకను తోలేందుకు అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో అనుమతులు లేకుండానే నేరుగా ట్రాక్టర్లు నదిలోకి దిగి ఇసుకను అక్రమ రవాణా చేపడుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

ఇసుక అక్రమ రవాణా చేపడితే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం దర్జీపల్లెలోని ఇసుక క్వారీలను పరిశీలించారు. ఆదివారం సచివాలయ సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ట్రాక్టర్ల యజమానులు పెద్దఎత్తున ఎటువంటి రసీదు లేకుండానే నదిలోకి వెళ్లడంతో ఎస్ఐ తమ సిబ్బందితో వెళ్లి ఇసుకను అక్రమ రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని, సచివాలయంలో అనుమతి పొందిన వారికే ఇసుక రవాణా చేసుకోవాలని ఆయన సూచించారు.

సచివాలయ భవనాలు అంతేనా..?

- పనులు పూర్తి అయినా ప్రారంభానికి నోచుకోని సచివాలయ భవనాలు
- అర్ధంతరంగా పనులు ఆగిపోయి గోడలకే పరిమితమైనవి మరికొన్ని....

పెద్దతిప్పసముద్రం డిసెంబరు 8: లక్షలాది రూపాయల ప్రజాధనంతో గత వైసీపీ పాలనలో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాలు ప్రారంభానికి నోచుకోక కొన్ని అసంపూర్తిగా మరికొన్ని నిలిచిపోయాయి. కొన్ని గ్రామాల్లో సచివాలయ భవనాలు అరకొరగా పూర్తి అయినా సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల వ్యాప్తంగా 20 సచివాలయాలు ఉన్నాయి. అయితే ఇందులో సౌకర్యాలు లేకపోవడంతో సిబ్బంది ఇరుకు గదుల్లోనే మగ్గాల్సి వస్తోంది. వివిధ పనుల నిమిత్తం సచివాలయాలకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని 20 సచివాలయాలు ఉండగా అందులో కొన్ని చోట్ల టీడీపీ సర్పంచ్‌లు ఉన్న చోట్ల భవనాలు నిర్మించకుండా ఆ సర్పంచ్‌లకు గత వైసీపీ పాలనలో అనేక ఇబ్బందులు పెట్టి మరీ నిర్మాణాలు నిలిపేశారు. ఒక్కో సచివాలయ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 45 లక్షలు కేటాయించింది. మొదటి విడతలో నిధులు విడుదల కావడంతో ఆయా కాంట్రాక్టర్లు ఉత్సాహంగా సచివాలయాలు నిర్మించేందుకు ముందుకు వచ్చారు. కాగా రెండవ విడతకు నిధులుసకాలంలో రాకపోవడంతో నిర్మాణ పనులపై కాంట్రాక్టర్లు ఆసక్తి చూపలేదు. కొన్ని సచివాలయాలు లింటల్, టాప్‌లెవెల్ వరకు నిర్మించి ఆపై వాటి నిర్మాణాలను నిలిపివేశారు. మండలంలోని మడుమూరు సచివాలయం మొదటి విడతలో లింటల్ లెవెల్ వరకు పనులను వేగవంతం చేశారు. కానీ రెండవ విడత నిధులు వేగంగా మంజూరు కాకపోవడంతో నిర్మాణాలను సగభాగంలో నిలిపివేయడంతో సచివాలయ ఉద్యోగులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో పాత పంచాయతీ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులకు, కంప్యూటర్ తదితర సామాగ్రి ఉంచుకునేందుకే సగం స్థలం సరిపోవడంతో ఇబ్బందులు తప్పడంలేదు. అంకిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీకి సంబంధించి సచివాలయ భవనంతో పాటు రైతుభరోసా కేంద్రం, ఇంకా మరిన్ని భవనాలు సైతం నిర్మాణాలు పూర్తి అయి సంవత్సరం గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోలేదు. నిర్మాణాలు పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు కాలేదని దీంతో వారు ఆయా భవనాలను అధికారులకు స్వాధీనం చేయకపోవడంతో ప్రారంభానికి నోచుకోలేదు. రంగసముద్రం సచివాలయానికి ప్రభుత్వ స్థలం పక్కన ఉన్నా కూడా అప్పటి వైసీపీ నాయకులు ప్రైవేటు స్థలంలో సచివాలయ భవన నిర్మాణ పనులను చేపట్టి పనులను పూర్తి చేశారు. కాగా నేటికి ఆ భవనానికి సంబంధించిన స్థలం ప్రైవేటు వ్యక్తుల పేరుతోనే ఉండడంతో ప్రభుత్వానికి బదలాయించకుండా అస్థల వివాదంగానే నిలిచింది.


నిర్మాణ దశలోనే ఆగిపోయిన మడుమూరు సచివాలయ భవనం


అంకిరెడ్డిపల్లెలో నిర్మాణం పూర్తి అయినా ప్రారంభానికి నోచుకోని సచివాలయ భవనం

సర్పంచ్‌లకు సీటే లేని రెండు పంచాయతీలు

మండలంలోని దేవప్పకోట, పోతుపేట, నవాబుకోట, మల్లెల, సంపతికోట పంచాయతీల్లో నవాబుకోట మినహాయించి నాలుగు పంచాయతీల్లో టీడీపీ సర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు. అయితే దేవప్పకోట, పోతుపేట గ్రామాలకు కనీసం నేటికి సర్పంచ్‌లు కూర్చునేందుకు పంచాయతీ కార్యాలయం గాని, సచివాలయం కాని లేవు. కనీసం ఇప్పటికైనా అధికారులు దేవప్పకోట, పోతుపేట గ్రామాలకు సచివాలయ భవనాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

అసంపూర్తి భవనాలను పూర్తిచేస్తాం

మండలంలో అసంపూర్తిగా ఉన్న సచివాలయ భవనాలను పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నాం. అలాగే నిర్మాణాలు పూర్తి చేసుకుని ప్రారంభానికి నోచుకోని భవనాలు ఇంతవరకు కాంట్రాక్టర్లు అప్పగించకపోవడంతో ఆలస్యమవుతున్నాయి. వాటిని కూడా ప్రారంభించేలా చూస్తాం.
- అబ్దుల్ కలామ్ ఆజాద్, ఎంపీడీవో, పెద్దతిప్పసముద్రం

నిప్పంటుకుని గడ్డివామి దగ్ధం


నిప్పు అంటుకొన్న గడ్డివామిని ఆర్పుతున్న గ్రామస్థులు

నిమ్మనపల్లి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): నిప్పు అంటుకొని గడ్డివామి కాలిపోయిన సంఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకొంది. మండలంలోని కొండయ్యగారిపల్లి పంచాయతి వెంకోజిగారిపల్లిని చెందిన రైతు శ్రీకాంత్ పాడి ఆవులను మేపుకొంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే ఆవుల కొరకు ఇంటి వద్ద ఎండు గడ్డిని వామిగా వేశాడు. కాగా ఆదివారం సాయంత్రం ఉన్నట్టుండి గడ్డి వామికి నిప్పు అంటుకొని మంటలు చెలరేగాయి. వెంటనే గ్రామస్థులు బిందెలతో నీటిని చల్లి మంటలు ఆర్పేశారు. ఈ ప్రమాదంలో ఓ ట్రాక్టర్ లోడు గడ్డి మంటలలో కాలిపోయిందని రైతు శ్రీకాంత్ వాపోయాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని వేడుకున్నాడు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బి.కొత్తకోట, డిసెంబర్ 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని గుమ్మసముద్రం పంచాయతీ వడుగులవాండ్లపల్లెకు చెందిన శివన్న(55)అనే వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ నెల 5న విషపుద్రావణం తాగి అపస్మారక స్థితికి చేరిన శివన్నను కుటుంబీకులు మదనపల్లె ఏరియా ఆసుపత్రికి, అక్కడినుంచి తిరుపతి రుయాకు తరలించారు. కాగా తిరుపతిలో చికిత్స పొందుతూ ఈ నెల 7న రాత్రి శివన్న మృతి చెందగా పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని స్వగ్రామం ఒడుగులవాండ్లపల్లెకు ఆదివారం తరలించారు. ఆమేరకు మృతుడి భార్య ఈశ్వరమ్మ బి.కొత్తకోట పోలీసులకు ఫిర్యాదు చేసింది.

రోడ్డుప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు

మదనపల్లె అర్బన్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలైన సంఘటన ఆదివారం మదనపల్లెలో జరిగింది. జాతీయ రహదారి బీకేపల్లె సమీపంలో మదనపల్లె నుంచి టమోటా లోడుతో వస్తున్న వాహనం వేగంగా వచ్చి కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఐదుమంది ప్రయాణిస్తుండగా ఇందులో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారని మదనపల్లె టూటౌన్ ఎస్ఐ రహీంతుల్లా తెలిపారు. క్షతగాత్రులను మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గాయపడి వారిలో బెంగళూరు టిన్‌ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న హాఫీజ్(28),మదనపల్లె ఎన్వీఆర్ వీధికి చెందిన గీతీష్(28), వేంపల్లెకు చెందిన పి.సోమశేఖర్‌రెడ్డి(28) ఉన్నట్లు తెలిపారు. ప్రథమ చికిత్స అనంతరం వారిని మెరుగైన వైద్యంకోసం బెంగళూరుకు తరలించారు. వాహన డ్రైవర్ నంద్యాలజిల్లా, డోన్ మండలం, దొంపల్లె గ్రామానికి చెందిన జే. సురేష్‌గా గుర్తించారు. ఈ మేరకు టూటౌన్ ఎస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నేడు మూడు పంచాయతీల్లో విద్యుత్ సరఫరా బంద్

పీలేరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): పీలేరు మండలంలోని వేపులబైలు, దొడ్డిపల్లె, బోడుమల్లువారిపల్లె పంచాయతీల్లో సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పీలేరు డీఈఈ అమీర్ బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేపులబైలు వద్దనున్న సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేస్తున్నందున పైన తెలిపిన మూడు పంచాయతీల్లో సోమవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

'ఎస్ఎఫ్ఐ మహాసభకు తరలిరండి'

చిట్వేలి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఎస్ఎఫ్ఐ మహాసభకు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆ సంస్థ మండల అధ్యక్ష, కార్యదర్శులు లతీఫ్, దివిస్ కోరారు. ఆదివారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో అన్నమయ్య జిల్లా మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 55 ఏళ్ల తర్వాత ఈనెల 21, 22 తేదీల్లో మదనపల్లెలో ఎస్ఎఫ్ఐ అన్నమయ్య జిల్లా మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆదర్శ్ రూపా, మల్లిక, సంజన, రూపేష్, సంతోష్, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా హైమాస్ లైట్లు



కలకడ, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి):కలకడ ఆర్టీసీ బస్టాండు కూడలిలో ఉన్న హైమాస్ లైట్లు అలంకారప్రాయంగా నిలిచాయి. సుమారు దశాబ్దం కిందట రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా జాతీయ రహదారి అధికారులు హైమాస్ లైట్లను ఏర్పాటు చేశారు. అయితే కొద్ది రోజుల పాటు మాత్రమే ఈ దీపాలు వెలిగి తరువాత పని చేయలేదు. దీంతో బస్టాండు ప్రాంతం అంధకారంగా ఉంటోంది. దీనికి తోడు బస్టాండులోని లైట్లు కూడా పని చేయడకపోవడంతో రాత్రి వేళల్లో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని లైట్లు వెలిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

రెడ్డెమ్మతల్లికి ప్రత్యేక పూజలు

గుర్రంకొండ, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి):గుర్రంకొండ మండలం చెర్లోపల్లె రెడ్డెమ్మకొండ ఆలయంలో ఆదివారం అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉదయాన్నే ఆలయంలో అర్చన, పంచామృతాభిషేకం, విశేష పూజలను చేశారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయంలో అమ్మవారు సంతానలక్ష్మిగా ప్రసిద్ధి చెందడంతో అమ్మవారిని దర్శించుకోవ డానికి వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు. అమ్మవారి కృపతో సంతానం పొందిన మహిళలు మొక్కులు తీర్చుకోవడానికి రావడంతో పరిసరాలు రద్దీగా మారాయి. భక్తులు కొబ్బరి కాయలను సమర్పించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో ఈవో మంజుల, సిబ్బంది పాల్గొన్నారు.


ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

ప్రకృతి వ్యవసాయంతో పసుపు పండింది


ఆరడుగులు ఏపుగా పెరిగిన పసుపు పంట

నిమ్మనపల్లి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని సామకోటవారిపల్లి పంచాయతికి చెందిన రైతు యర్రం రామచంద్రారెడ్డి ప్రకృతి వ్యవసాయంతో సాగు చేసిన పసుపు పంట పండింది. ఈయన ప్రతి ఏడాది 20కుంటలలో పసుపును పండిస్తున్నాడు. అయితే పంటలు పండించే ముందు పోలంలో కేవలం ఆవులు, గొర్రెల ఎరువును మాత్రమే వాడి పంట సాగు చేస్తున్నాడు. దీంతో పసుపు పంట ప్రస్తుతం ఏపుగా పెరిగి దాదాపు ఒక చెట్టుకు 1కిలో పసుపు వచ్చే విధంగా పండింది. దీనిపై రైతు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నాటి రకం పసుపును మాత్ర మే పండిస్తానని 1కిలో రూ..200నుంచి 250 వరకు పలుకుతుందని తెలిపారు. పసుపు పంటను పడించేందుకు కేవలం రూ.10వేలు ఖర్చు రాగా ఆదాయం దాదాపు రూ. 2లక్షల వరకు వస్తుందన్నారు. ఈ పంట సాగు దాదాపు 10నెలలు పడుతుందని ఎలాంటి రసాయనాలు ఎరువులు వేయకుండా పంటను పండించినట్లు తెలిపాడు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించి మంచి లాభాలు గడించవచ్చని రైతు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

ఎన్నికల్లో బూత్ లెవెల్ కమిటీలే కీలకం

వీరబల్లి, డిసెంబరు 8 (ఆం ధ్రజ్యోతి): ఎన్నికల్లో గ్రామ స్థాయిలోని బూత్ లెవెల్ కమిటీలే కీలకమని భారతీ య జనతా పార్టీ రాష్ట్ర ప్రధా న కార్యదర్శి నాగోతు రమేశ్ నాయుడు అన్నారు. వీరబల్లి లోని ఈడిగపల్లెలో ఆదివారం నిర్వహించిన బూత్ లెవెల్ కమిటీ ఎన్నికలను ఆయన పరిశీలించారు. బూత్ లెవెల్ కమిటీ అధ్యక్షుడుగా వీరబల్లి నరేంద్రగౌడ్, సభ్యులుగా లక్ష్మీకర్ రెడ్డి, తిమ్మయ్య, నరసింహులు, మహేశ్, లోకనాథం, నాగప్రసాద్‌ను ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా నాగోతు రమేశ్‌నాయుడు మాట్లాడుతూ ఎన్నికల్లో బూత్ కమిటీలు ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. ప్రధాన మంత్రి మోదీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామంలో సాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు నరేంద్రగౌడ్, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

బీసీ కాలనీలో నీటి సమస్య పరిష్కారం

రామాపురం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నల్లగుట్టపల్లి బీసీ కాలనీలో దేరంగుల శ్రీనివాసులు సొంత నిధులతో బోరు వేశారని, ఈ బోరులో 2 1/2 నీరు పండడంతో గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారమైందని నల్లగుట్టపల్లె టీడీపీ నా యకులు ఎస్ఆర్ఆంజనేయరెడ్డి, శ్రీనివాసు లు, సూరం శివారెడ్డి, అయోధ్యాపురం పట్టా భిరెడ్డి, గంగిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్ర మంలో అయ్యప్ప, చప్పిడి వెంకి, చప్పిడి రాంమోహన్, చప్పిడి కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా టీడీపీ నాయకులు గాలివీటి సురేందర్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిట రింగ్ కమిటీ సభ్యులు వెంకట్రమణ పాల్గొన్నారు.

మానవహక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షుడిగా రవీంద్ర


నియామక పత్రాన్ని అందుకుంటున్న కావడి రవీంద్ర

బి.కొత్తకోట, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): జాతీయ మానవ హక్కుల కమిటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రశాఖ అధ్యక్షుడిగా అన్నమయ్య జిల్లా, బి.కొత్తకోటకు చెందిన కావడి రవీంద్ర నియమితులయ్యారు. బెంగళూరు లోని యలహంక లోని కర్నాటక రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో ఈ మేరకు సంస్థ వ్యవస్థాపకుడు కల్లిపల్లి వెంకటేష్ చేతుల మీదుగా రవీంద్ర నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా రవీంద్ర బి.కొత్తకోటలో విలేఖరులతో మాట్లాడుతూ తనను హ్యూమన్‌రైట్స్ కమిటీ రాష్ట్రఅధ్యక్షుడిగా నియమించిన జాతీయ అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రరాష్ట్రంలో ప్రజలకు మానవహక్కులపై అవగాహన కల్పించి వారి సమస్యల పట్ల రాజీలేని పోరాటం చేస్తానన్నారు. త్వరలో రాష్ట్ర కమిటీతో పాటు, జిల్లా కమిటీలను ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్ లో కార్యక్రమాలను ఉధృతం చేస్తానన్నారు

సీనియర్ సిటిజన్ గౌరవాధ్యక్షుడికి ఘన సన్మానం

మదనపల్లె అర్బన్, డి సెంబరు 8(ఆంధ్ర జ్యోతి):ఏపీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ గౌరవాధ్యక్షుడు మునిరత్నంను ఆదివారం ఘనంగా సన్మానించారు. గౌరవ డాక్టరేట్ వచ్చినందుకు, జిల్లా వినియోగదారుల ఫోరం డైరెక్టర్‌గా నియమితులైన రేగడప్రసాద్‌కు ఆదివారం స్థానిక జీఆర్టీ ఉన్నత పాఠశాల్లో ఏపీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పూలమాలతో, దుశ్శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. మునిరత్నంకు డాక్టరేట్ ప్రధానం చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఏపీ సీనియర్ సిటిజన్స్ అసోషియేషన్ సభ్యులు కరుణాకర్, ఉస్మాన్‌సాహెబ్, డాక్టర్ గొల్లపుడి తిరుపతిరావు, జగన్‌మోహన్, ధనలక్ష్మీ, సరస్వతి, రమచంద్రయ్య నాగరాజ, రచయిత కృష్ణమూర్తి పాల్గొన్నారు.

బీఎస్పీ సోషల్ మీడియా కన్వీనర్‌గా రమేశ్


బీఎస్పీ సోషల్ మీడియా కన్వీనర్‌గా ఎన్నికైన రమేశ్‌ను సన్మానిస్తున్న ఇన్‌చార్జి మల్లికార్జున

ములకలచెరువు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): బీఎస్పీ తంబళ్లపల్లె నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్‌గా మండలంలోని పెద్దపాళ్యం పంచాయతీ రామానాయునికోటకు చెందిన రమేశ్ ఎన్నికయ్యారు. ములకలచెరువులో ఆదివారం జరిగిన సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌతమ్‌కుమార్ ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జి పెద్దపాళ్యం మల్లికార్జున అధ్యక్షతన సోషల్ మీడియా కన్వీనర్ ఎంపిక జరిగింది. కార్యక్రమంలో నాయకులు మల్లప్ప, విష్ణు, నరేష్, అనీల్, శ్రీనివాసులు, పవన్, కార్తీక్, అంజి, రంజిత్, ప్రవీణ్ పాల్గొన్నారు.

దుర్భరస్థితిలో హోమియో వైద్యశాల


శిథిలావస్థకు చేరిన హోమియో వైద్యశాల భవనం

ములకలచెరువు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ములకలచెరువులోని ప్రభుత్వ హోమియోపతి వైద్యశాల దుర్భరస్థితిలో కొట్టుమి ట్టాడుతోంది. తుఫాను కారణంగా కురిసిన వర్షాలకు ఈ గదుల్లోకి వెళ్లాలంటే వైద్య సిబ్బందికి భయ మేస్తోంది. 40 ఏళ్ళ క్రితం నిర్మించిన ఈ భవనం పూర్తిగా దెబ్బతి నడంతో ఈ గదుల్లో వైద్య సేవలు అందించడానికి సాహసం చేయాల్సి వస్తోంది. ఏ క్షణంలోనైనా పెచ్చులూడి మీద పడే అవకాశం ఉన్నందున బయట కూర్చొని వైద్య సిబ్బంది సేవలు అందిస్తున్నారు. తరచూ పెచ్చులూడి పడుతున్నా పట్టించుకునే వారు కరువ య్యారని వాపోతున్నారు. సంధిందిన ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి కొత్త భవనం నిర్మించాలని, అంత వరకు ముందు జాగ్రత్తగా ఎలాంటి ప్రమా దం జరక్క మునుపే ఇతర చోటుకు మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

దివ్యాంగులను అన్ని విధాలుగా ఆదుకోవాలి

రాయచోటిటౌన్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): దివ్యాంగులను అన్ని రకాలుగా ఆదుకోవాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగిమళ్ల రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఆయన రాయచోటి పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాయచోటి పట్టణంలోని మాసాపేట మార్కెట్ యార్డులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించామన్నారు. దివ్యాంగుల సమస్యలపై ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారిని అన్ని విధాలా ఆదుకునేలా చూస్తానని మంత్రి మండిపల్లి హామీ ఇచ్చినట్లు ఆయన తెలియజేశారు.

గ్రంథాలయానికి పుస్తకాల అందజేత

నందలూరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : దాతృత్వానికి ప్రతీక రతన్‌టాటా అని విశ్రాంత రైల్వే మెడికల్ ఆఫీసర్ బచ్చు జయభాస్కర్‌రావు తెలిపారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నాగిరెడ్డిపల్లె గ్రంథాలయానికి సక్సెస్ ప్రిన్సిపుల్స్ ఆఫ్ రతన్‌టాటా అమ్మ డైరీలో కొన్ని పేజీలు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కుర్రా మణియాదవ్, మోడ పోతుల రాము, కొత్తపల్లె రాజాచారి, జంగంశెట్టి హరి, గుండు సురేష్, తీగలకుంట వెంకటేశ్‌లు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో కురబలకు ప్రత్యేక స్థానం

- రాష్ట్రంలో నాలుగు కురబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ల పదవులు


కురబ కార్పొరేషన్ డైరెక్టర్లను సన్మానిస్తున్న సంఘం నాయకులు

మదనపల్లె అర్బన్, డిసెంబరు8: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాగానే ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు కురబలను గుర్తించి కురబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లను నలుగురిని నియమించారని కురుబ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లే రెడ్డిప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం కురబలకోట మండలం, అంగళ్లు పంచాయతీలోని కురబ సామాజిక సేవ సొసైటీ మదనపనల్లె డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కురబ కార్పొరేషన్ డైరెక్టర్లను ఘనంగా సన్మానించారు. రాష్ట్ర కురబ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌తోపాటు బెంగళూరుకు చెందిన ఆవుల రెడ్డిశేఖర్‌లు కురబ కార్పొరేషన్ డైరెక్టర్లు వల్లిగట్ల వెంకటరమణ, సుబ్రహ్మణ్యంగౌడ్, ఎం. రాజగోపాల్‌ను పూలమాలతో కురబ కంబడి కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కురబలకు రాజకీయంగా ఉన్నత స్థానాలు కల్పించిన రాష్ట్ర సీఎం నారాచంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ బలోపేతానికి కురబలు పూర్తిగా శ్రమిస్తారని తెలిపారు. కార్యక్రమంలో కురబ సామాజిక సేవా సొసైటీ మదనపల్లె డివిజన్ అధ్యక్షుడు ఆర్‌కే శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి మర్రిపాటి రమేశ్, కోశాధికారి రెడ్డెప్ప, వలిగెట్ల రెడ్డెప్ప. జబ్బల శ్రీనివాసులు, దండు రామాంజులు, గూడే శ్రీనివాసులు, మేజారి సదాశివ కులబాంధ్యవులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ సర్పంచ్


టీడీపీ నేత జయచంద్రారెడ్డి సమక్షంలో వైసీపీ సర్పంచ్, నాయకులు

ములకలచెరువు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాయనిచెరువుపల్లెకు చెందిన వైసీపీ సర్పంచ్ సంధ్యా, ఆమె భర్త జనార్థన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అరుణ, ఆమె భర్త చంద్రశేఖర్ తదితరులు టీడీపీలో చేరారు. ములకలచెరువులోని పార్టీ కార్యాలయంలో ఆదివారం తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. అలాగే వైసీపీ నాయకులు రామప్ప, వెంకట్‌రెడ్డి, కిరణ్, విశ్వనాథం, గుండాల నారాయణ, కదిరప్ప, రామాంజులు, నారాయణస్వామి తదితరులు పెద్ద సంఖ్యలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. జయచంద్రారెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయనిచెరువు గ్రామ పంచాయతీలో అన్ని గ్రామాలకు సీసీ రోడ్లు నిర్మాణం చేపడుతామన్నారు. ఏళ్ల తరబడి కళగా మిగిలిన పీటీఎం రోడ్డు నుంచి గుండాలవారిపల్లె మీదుగా దాసిరెడ్డిగారిపల్లె వరకు తారు రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి యర్రగుడి సురేష్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ కేవీ రమణ, భజంత్రి రామాంజులు, నాగిరెడ్డి, నాగభూషణ, రామచంద్ర, ఫజులు తదితరులు పాల్గొన్నారు.

చెవిటి, మూగ సంఘాన్ని ఆదుకోండి


ఎమ్మెల్యే షాజహాన్‌బాషాకు వినతి పత్రం అందిస్తున్న చెవిటి,మూగ సంఘం సభ్యులు

మదనపల్లె టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె డివిజన్ చెవిటి, మూగ సంఘాన్ని ఆదుకోవాలని ఆ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే షాజహాన్‌బాషాను కోరారు. ఆదివారం స్థానిక సుభాష్‌వీధిలో ఎమ్మెల్యేను కలసిన చెవిటి,మూగ సంఘం సభ్యులు మాట్లాడుతూ తమ సంఘం ఏర్పాటు చేసి 25 ఏళ్ల గడుస్తున్న సందర్భంగా సిల్వర్‌జూబ్లీ వేడుకలు నిర్వహించదలిచామన్నారు. ఈ వేడుకలకు ఆర్థికంగా సహాయం అందించడంతో పాటు, తమ సంఘ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ సిల్వర్ జూబ్లీ వేడుకలకు తన వంతు సహాయం తప్పక అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరాజ్, మస్తాన్‌వలి, సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం తగదు


సమావేశంలో మాట్లాడుతున్న బలిజ జేఏసీ నాయకులు

మదనపల్లె అర్బన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎమ్మెల్యే షాజహాన్‌బాషాపై కొంతమంది ఆరోపణలు చేయడం తగదని మదనపల్లె బలిజ జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం బెంగళూరు రోడ్డులోని జీఆర్టీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మదనపల్లె జేఏసీ అధ్యక్షుడు మునిరత్నం మాట్లాడుతూ స్థానికంగా ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు పరిష్కారం అందిస్తునట్లు తెలిపారు. ఎమ్మెల్యేతో కలిసిన బాధితులు ఎవ్వరైనా డబ్బులు అడిగినట్లుగానీ, ఇచ్చినట్లుగానీ ఫిర్యాదులు చేశారా? అని వారు ప్రశ్నించారు. ఎమ్మెల్యేపై బురద చల్లడం సమంజసం కాదన్నారు. గతంలో కూడా ఎమ్మెల్యేగా మదనపల్లె నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపించిన ఘనత ఆయనకు ఉందన్నారు. చౌకబారు రాజకీయాలు చేస్తే ఊరుకునేదిలేదని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రేగడప్రసాద్, గుండాల రామచంద్ర, శశికుమార్, రమణ, మునిగోపాలకృష్ణ, రామాచార్లపల్లె బీవి రమణ, సుంకర రామచంద్ర, శ్రీనా, శ్రీనివాసులు, సుధాకర్, వేమనారాయణ, ఓబులేషు, జగన్మోహన్, వేణు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

13న ప్రభుత్వ ఐటీఐలో జాబ్ మేళా

తంబళ్లపల్లె, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): తంబళ్లపల్లె మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐలో ఈ నెల 13న (శుక్రవారం) నిరుద్యోగ యువతీయువకులకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటీఐ ప్రిన్సిపాల్ శ్రీనివాసులరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్, జిల్లా ఉపాధి, సీడప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాకు అమర్‌రాజా, ఏయూ స్మాల్ ఫినాన్స్ బ్యాంక్ కంపెనీలు హాజరవుతాయన్నారు. పది, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ చదివిన 18 నుంచి 30 ఏళ్ల మధ్య వయసు ఉన్న వారు అర్హులని తెలిపారు. అర్హులైన, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 13న ఉదయం 10 గంటలకు బయోడేటా, విద్యార్హత ధ్రువపత్రాలు జిరాక్స్ ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు ఫొటోతో తంబళ్లపల్లె ప్రభుత్వ ఐటీఐలో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. నిరుద్యోగ యువతీయువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ చౌడయ్య ఫోన్ నెం:9618655759లో సంప్రదించాలని కోరారు.

అంగన్‌వాడీలకు వెంటనే వేతనాలు చెల్లించాలి

మదనపల్లె టౌన్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు వెంటనే వేతనాలు చెల్లించాలని అంగన్‌వాడీ హెల్పర్స్, వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి.రాజేశ్వరి డిమాండ్ చేశారు. ఆదివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ అంగన్‌వాడీలతో అన్ని కార్యక్రమాలు, పథకాలను నిర్వహించుకుంటున్న ప్రభుత్వం ప్రతి నెలా 5వ తేదీలోపు వేతనాలు పంపిణీ చేయాలన్నారు. తమతో చాకిరి చేయించుకున్న ప్రభుత్వం ఇచ్చే వేతనం పెంచాల్సిన అవసరం ఉందని ఆ దిశగా ఆలోచించి అంగన్‌వాడీలకు న్యాయం చేయాలని రాజేశ్వరి కోరారు.

నిరుపేదలకు సాయమందించి ఆదుకోవాలి


వాల్మీకిపురంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ప్రభుచరణ్

వాల్మీకిపురం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): సమాజంలో ప్రతి ఒక్కరూ నిరుపేదలకు తమకు తోచిన సాయం అందించి ఆదుకోవాలని వాల్మీకిపురం సీఎస్ఐ చర్చి కమిటీ సభ్యుడు ప్రభుచరణ్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో ని నిరుపేద వృద్ధులకు దుప్ప ట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ నెలలో ప్రతి ఏటా నిరుపేదలకు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో చర్చి కమిటీ సభ్యులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

నేడు బండమీదపల్లి లో రైతు సదస్సు

పెద్దమండ్యం, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి) మండలంలోని బండమీదపల్లి గ్రామ సచివాలయంలో 9వ తేదీ (సోమవారం) రైతు సదస్సు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సయ్యద్ అహ్మద్, ఆర్ఐ రమేష్ తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెవెన్యూ, భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.